

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 295 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | వెల : 4/-



## భారత్-ఇజ్రాయెల్ మధ్య కీలక ఒప్పందాలు

- మైత్రి మరింత బలపడిందన్న మోదీ, నెతన్యాహు
- భారత్-ఇజ్రాయెల్ బంధం 'ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి
- ఏఐ, క్వాంటం టెక్నాలజీపై కొత్త ఒప్పందం.. ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు
- సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ సంఖ్యను 100కి పెంచాలని నిర్ణయం
- తమ బంధం ప్రతి సవాల్‌ను తట్టుకుని నిలిచిందన్న ప్రధాని మోదీ
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడతామని ఇరు దేశాల స్పష్టీకరణ




## ఇక ఇజ్రాయెల్‌లోనూ మన యూపీఐ సేవలు

ఇజ్రాయెల్‌లో యూపీఐ సేవలు అందుబాటులోకి
ప్రధాని మోదీ పర్యటనలో కుదిరిన కీలక ఒప్పందం
వేగంగా, చౌకగా మారనున్న డిజిటల్ లావాదేవీలు
క్రిటికల్ టెక్నాలజీ రంగాల్లోనూ భాగస్వామ్యానికి నిర్ణయం

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో
# రాజీ పడొద్దు



- విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- కోర్ అర్బన్ రీజియన్?లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని ఆదేశం
- సమగ్ర నివేదిక అందించిన రాష్ట్ర విద్యా కమిషన్
- అన్ని సౌకర్యాలు కల్పించాలి
- విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదిక

హైదరాబాద్

భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్?లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్?ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు. - మిగతా3లో



## ఇళ్ల కూల్చివేతల పాపం ఆ ముగ్గురు మంత్రులదే

- భూదాన్ భూములపై ముగ్గురు మంత్రుల కన్నుపడింది
- అవసరమైతే సుప్రీంకోర్టు కూడా వెళ్తాం
- కేసీఆర్ ఆదేశాలతోనే నేను ఇక్కడికి వచ్చాను
- అసెంబ్లీలో భూదాన్ అంశాన్ని లేవనెత్తుతాం
- కూలగొట్టిన చోటే గృహప్రవేశాలు చేయిస్తా'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం

ఖమ్మం శివారు వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్ భూముల్లో మంత్రుల కన్నుపడిన కారణంగానే కూల్చివేతలు చేపట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ - మిగతా3లో

## 'ఆపరేషన్ సిందూర్ 2.0' ఊహలకు అందనంత భయంకరంగా ఉంటుంది

- సరిహద్దుల్లో ప్రచ్ఛన్న యుద్ధం సాగిస్తున్న పాకిస్థాన్ : భారత సైనికాధికారి
- ఈసారి ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' కంటే భీకరంగా ఉంటుందన్న ఎల్జీ మనోజ్ కుమార్
- తాము ఎంతటి కఠిన నిర్ణయానికైనా వెనుకాడబోమని హెచ్చరిక




## కుంటి సాకులు చెప్పి
# పారిపోకండి



- "బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాచరికంతో, జేబులు నింపుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది
- 38 వేల కోట్ల పాలమూరు ప్రాజెక్టును.. 1లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మాణం జరిపారు
- 8వ అద్భుతం అంటూ ఆర్భాటం చేసి ప్రారంభించిన కొద్ది రోజులకే మేడిగడ్డ కూలింది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఒళ్ళంతా విషంతో విమర్శలు చేస్తోందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరిగే ప్రతీ ఎన్నికకు కాంగ్రెస్‌కు మైలేజ్ పెరుగుతుందన్నారు. బావ బామ్మర్ధులు ఒంటి నిండా విషం నింపుకుని మాట్లాడుతున్నారంటూ ధ్వజమెత్తారు. ఆనాడు వైఎస్సార్ రాష్ట్రం అంతటా పాదయాత్ర చేసి.. ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రాజెక్ట్‌లను తీసుకొచ్చారని పొంగులేటి గుర్తు చేశారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాచరికంతో, జేబులు నింపుకొవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది. 38 వేల కోట్ల పాలమూరు ప్రాజెక్టును.. 1లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మాణం జరిపారు. 8వ అద్భుతం అంటూ ఆర్భాటం చేసి ప్రారంభించిన కొద్ది రోజులకే మేడిగడ్డ కూలింది. కాళేశ్వరం అవినీతిపై సీబీఐకి ఇచ్చినా ముందుకు వెళ్లడం లేదు. కమిషన్లు ఎక్కడ ఎక్కువ వస్తాయో అలాంటి ప్రాజెక్టులను - మిగతా3లో





## ఎన్‌సీఈఆర్‌టీ వివాదం- బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాం

- కేంద్ర విద్యాశాఖ మంత్రి
- న్యాయవ్యవస్థను అగౌరవపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఆర్ఎస్ఎస్ పాత్రపై విచారణ చేయాలని కాంగ్రెస్ డిమాండ్

## రూల్స్‌కు విరుద్ధంగా
# వసూళ్ల పర్వం

- రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం వచ్చినా ఏజెంట్లదే రాజ్యం!
- రిజిస్ట్రేషన్లలో దస్తావేజు లేఖరుల ప్రమేయం తగ్గించేలా ఓటీపీ విధానం
- కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా తెచ్చిన ప్రభుత్వం
- ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాధుతున్న దస్తావేజు లేఖరు, ఏజెంట్లు
- ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు



హైదరాబాద్

రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొనుగోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచుకోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు - మిగతా3లో

## విమాన ప్రయాణికులకు గుడ్ న్యూస్.. టికెట్ రద్దుపై డీజీసీఏ కొత్త రూల్స్

- విమాన టికెట్ బుక్ చేశాక 48 గంటల్లో ఫ్రీగా రద్దు లేదా మార్పు
- దేశీయ ప్రయాణానికి 7 రోజులు, అంతర్జాతీయ ప్రయాణానికి 15 రోజుల ముందు వర్తింపు
- విమానయాన సంస్థల వెబ్‌సైట్లలో బుక్ చేసిన టికెట్లకే ఈ సదుపాయం
- పేరు తప్పుగా పడితే 24 గంటల్లోపు ఛార్జీలేకుండా సరిచేసుకునే అవకాశం




## ప్రతి వ్యవస్థ నమ్మకంపై ఆధారపడి ఉంది!

- డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు పూర్తి బాధ్యత వహించడం తప్పనిసరి
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్
- ఆన్‌లైన్ కంటెంట్, చిన్నారుల భద్రతపై ప్లాట్‌ఫామ్‌లే బాధ్యులు
- డీప్‌ఫేక్, ఏఐ దుర్వినియోగంపై కఠిన నియంత్రణ అవసరం
- నమ్మకాన్ని కాపాడే విధంగా డిజిటల్ రంగంలో సంస్కరణలు



# డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైన మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శీనన్నను సత్కరించిన శేఖర్ రెడ్డి బృందం..



భారీ కాన్వాయ్,తో ఆలయ ప్రారంభోత్సవానికి తలసాని..





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నియమించడం ఏంతో హుందాగాను, గౌరవప్రదంగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం హడహక్ కమిటీ సభ్యులు కడెంగారి శేఖర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఈస్ట్ మ్యారేడ్పల్లి లో నివాసంలో కడెంగారి శేఖర్ రెడ్డి పార్టీ నేతలు గుడిమల్కాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు శ్రీధర్ సాగర్,సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, చిరురాజు,వేణుగౌడ్,ల బృందంతో తలసాని శ్రీనివాస్ యాదవ్,ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛము అందజేసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమితులైనందుకు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కడెంగారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...తలసాని శ్రీనివాస్ యాదవ్ సారధ్యంలో బుధవారం ఉదయం ఎమ్మెల్యే కోటర్స్ నుండి 100 వాహనాల భారీ కాన్వాయ్ బయలు దేరిన శీనన్న బృందం,అచ్చంపేటలో భగవంతుడు శ్రీకృష్ణుడి నుతన ఆలయ ప్రారంభోత్సవానికి బయలుదేరడం జరిగిందన్నారు. ఆధ్యాత్మిక భక్తితో ఐక్యతను చాటి చెబుతూ అత్యంత వైభవంగా సాగిన ఈ ప్రయాణం నాయకత్వానికి,నిబద్ధతకు,సంఘటిత శక్తికి ఒక అద్భుతమైన ప్రతీకగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమం సేవాభావాన్ని చాటుతూ మానవుడిలో విశ్వాసాన్ని బలపరుస్తూ అనేక మందికి ప్రేరణగా మారిందని శేఖర్ రెడ్డి అన్నారు.కార్వాన్ నుండి బయలు దేరిన వారిలో సామ సురేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,చిరురాజ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ బస్సు డిపోలో అపరిశుభ్రత స్వైరవిహారం..









**దుర్గంధంతో ప్రయాణికుల ఉక్కిరిబిక్కిరి..**
**ఎక్కడపడితే అక్కడ డ్రైనేజీ నీళ్లు,చెత్తాచెదారం..**
**అధికారులు పట్టించుకోని సమస్యను తీర్చాలని వేడుకుంటున్న ప్రయాణికులు..**

**మేడ్చల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బస్సు డిపో ప్రస్తుతం అపరిశుభ్రతకు నిలయంగా మారింది.మేడ్చల్ డిపో ఆవరణలో ఎటు చూసినా పేరుకుపోయిన చెత్త,నిలిచిపోయిన మురుగు నీరు వెదజల్లుతున్న దుర్గంధంతో ప్రయాణికులు ముక్కులు మూసుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.మున్సిపాలిటీ నుండి జిహెచ్ఎంసిలో విలీనమైన మేడ్చల్ డిపోలో డ్రైనేజీ సమస్య మాత్రం తీరడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు.జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మ్యాన్ హోల్స్ నుండి డిపోలోకి డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షపు నీరు, మురుగు నీరు కలిసి బయటకు వెళ్లే దారి లేక డిపోలోకి పరుగులు తీస్తున్నాయి.దీంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డిపోలో డ్రైనేజీ నీళ్లతో పాటు,చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు పెరిగి డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**-దుర్వాసన వెదజల్లుతుంది..**

ప్లాట్‌ఫారమ్‌ల సమీపంలోనే చెత్త కుప్పలు పేరుకుపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే వృద్ధులు, చిన్న పిల్లలు,విద్యార్థులు ఈదుర్వాసన భరించలేక అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-నిర్వహణ లోపం..**"రోజూ వేల సంఖ్యలో ప్రయాణికులు వచ్చే ఈ డిపోలో కనీస పారిశుధ్యం లేకపోవడం దారుణం. బస్సు కోసం ఐదు నిమిషాలు కూడా ఇక్కడ నిలబడలేకపోతున్నామని,అధికారులు ఇప్పటికైనా స్పందించి శుభ్రతపై దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అధికారులు స్పందించాలి...ప్రభుత్వం'స్వచ్ఛ భారత్' అంటూ నినాదాలు చేస్తున్నా,క్షేత్రస్థాయిలో బస్సు డిపోల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది.ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు జిహెచ్ఎంసి సిబ్బంది సమన్వయంతో పనిచేసి,డిపోలో పేరుకుపోయిన చెత్తను తొలగించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## రామంతపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన




డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపు శ్రీకాంత్ యాదవ్

**మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా: వల్లపు శ్రీకాంత్ యాదవ్**

**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** రామంతాపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలను కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ గురువారం సందర్శించారు.పాఠశాలకు అవసరమైన వసతులు, అభివృద్ధి పనులను ప్రధానోపాధ్యాయురాలు లత ఉపాధ్యాయులు వల్లపు శ్రీకాంత్ యాదవ్ దృష్టికి తెచ్చారు.స్కూల్‌కు అవసరమైన అన్ని సదుపాయాలు సమకూర్చేందుకు వల్లపు శ్రీకాంత్ యాదవ్ హామి ఇచ్చారు.రామంతాపూర్ జెడ్పీహెచ్ఎస్ ను గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్‌బాబు,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి,లతో చర్చించి సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని భరోసా ఇవ్వడంతో హెచ్ఎం, టీచర్లు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

## కాకతీయ ఆసుపత్రిలో రోగిని పరామర్శించిన ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)..ఆర్థిక సహాయం అందజేత





**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** బీరప్పగడ్డ నివాసి అగ్వేనే సాయిని పరామర్శించేందుకు ఉప్పల్ మైనార్టీ నాయకులు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)గురువారం కాకతీయ ఆసుపత్రికి వెళ్లారు.తీవ్రమైన రక్త వాంతులు మరియు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మండముల పరమేశ్వర్ రెడ్డికి తెలియజేయగా,వెంటనే వెళ్లి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం చేయాలని ఆయన ఆదేశించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇర్షాద్ ఖాన్ ఆసుపత్రికి చేరుకుని రోగిని,వారి కుటుంబ సభ్యులను కలుసుకున్నారు.వైద్యులతో సమగ్రంగా చర్చించి ఆయన ప్రస్తుత ఆరోగ్య స్థితి,అందిస్తున్న చికిత్స విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.

ఈ క్లిష్ట సమయంలో రోగికి ధైర్యం చెప్పి ఆత్మవిశ్వాసం నింపారు.కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రోగి భార్యకు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి మొత్తం బిల్లులో రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.యాజమాన్యం సానుకూలంగా స్పందించి బిల్లులో తగ్గింపు ఇవ్వడానికి అంగీకరించింది.రోగి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులను కూడా కోరారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)మాట్లాడుతూ...బాధలో ఉన్న ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

## ఉప్పల్ సర్కిల్ లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా.. సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు.!





రూ.32లక్షల నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్‌లో ప్రధాన రహదారుల జంక్షన్లల్లో ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సేఫ్టీ మార్కింగ్స్‌ను ఏర్పాటు చేయిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.13ప్రాంతాలలోని జంక్షన్లల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు.వీటి ఏర్పాటుకు రూ.32లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా తెలిపారు.

**ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో..**

ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులలోని జంక్షన్ల వద్ద త్వరలోనే సేఫ్టీ మార్కింగ్స్ ను ఏర్పాటు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు.వీటి ఏర్పాటుతో ఆయా జంక్షన్లల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉంటాయన్నారు.

**సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేసే ప్రాంతాలు..**

ఉప్పల్ మాల బస్తీ జంక్షన్,మహాదేవ్ మోటార్స్, సౌత్ స్వరూప్ నగర్ జంక్షన్,వెంకటేశ్వర దేవాలయ జంక్షన్,వీటి కామాన్ జంక్షన్,రామాలయం దేవాలయ జంక్షన్,టీఎక్స్ హాస్పిటల్ జంక్షన్,మండే మార్కెట్ జంక్షన్,సత్య నగర్ జంక్షన్,ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీ పాత రిజిస్ట్రేషన్ కార్యాలయ వీధి,సూర్యనగర్ జంక్షన్,దేవేందర్ నగర్ రోడ్,రేస్ కోర్స్ రోడ్ జంక్షన్ లలో సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రంలో లింగంపల్లి రామకృష్ణ,పాసికంటి నాగరాజు,సల్ల ప్రభాకర్ రెడ్డి,ఈగ అంజనేయులు అల్వాల్ భాస్కర్,గొరిగే మహేష్,బాకారం అరుణ్, బుత్కూరి మదన్ గౌడ్,బజార్ నవీన్ గౌడ్,ఢిల్లీ చంద్రశేఖర్,జిత్తు,నరేష్ కన్నాగౌడ్,రంగులు శేఖర్,వంశీగౌడ్,శివ,చింటూ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్‌గా మంద మకరందు ఐఏఎస్ బాధ్యతల స్వీకరణ..







జోనల్ కమిషనర్‌గా పనిచేసిన అనురాగ్ జయంతి యాదాద్రి కలెక్టర్ గా బదిలీ

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్‌గా మంద మకరందు ఐఏఎస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన అనురాగ్ జయంతి యాదాద్రి జిల్లా కలెక్టర్ గా బదిలీ అయ్యారు.రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఐఏఎస్ మంద మకరందుకు అత్తాపూర్,రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు సమ్మయ్య,సురేందర్ రెడ్డి,లు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. రాజేంద్రనగర్ జోన్ అభివృద్ధికి తగిన ప్రణాళికలతో ముందుకు వెళతానని నూతన జోనల్ కమిషనర్ వెల్లడించారు.ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

సర్కిల్ కార్యాలయ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.సర్కిళ్ల డీలిమిటేషన్లో భాగంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ జోన్ కు అనురాగ్ జయంతి జోనల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు కాకముందే బదిలీ కావడం చర్చనీయశమైంది.

## మార్కెట్లో 10కి రెండు కిలోల టమాట..



**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం మార్కెట్ సంతలో 10 రూపాయల కె2కిలోల టమాటాను విక్రయించారు. దీంతో మార్కెట్లో జనాలు ఎగబడి కొనుక్కున్నారు. మటన్, చికెన్ కు ఉన్నంత ధర రైతు పండించిన పంటకు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రైతన్న ఆరుగాలను శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో దిగులు చెందుతున్నారు.

# టేకులబస్తీలో కాలువలు,బోరవెల్ సమస్యలు పరిష్కరించిన కౌన్సిలర్ చింతల వసంత




**బెల్లంపల్లి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని15వ వార్డు టేకులబస్తి కౌన్సిలర్ చింతల వసంత ప్రజాసమస్యల పరిష్కారానికి వెంటనే స్పందిస్తూ సేవలో ముందున్నారు. గురువారం ఉదయం టేకుల బస్తీలోని ప్రధాన కాలువలు చెత్తతో నిండిపోయి ఉండటాన్ని గమనించిన కౌన్సిలర్ వసంత మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. ఆమె ఆదేశాల మేరకు నాయకులు చింతల లోకేష్ మున్సిపల్ సిబ్బందితో కలిసి కాలువల శుభ్రత పనులను పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించారు. కాలువలు శుభ్రం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా టేకులబస్తీలోని సులాబ్ కాంప్లెక్స్ వద్ద గల బోరవెల్ చెడిపోవడంతో నీటి సమస్య తలెత్తింది.ఈ విషయాన్ని కౌన్సిలర్ వసంత మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా,మున్సిపల్ సిబ్బందితో కలిసి బోరవెల్ మరమ్మతు పనులు చేపట్టి సమస్యను పరిష్కరించారు.ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ వసంత తెలిపారు.ప్రజాసేవలో భాగంగా తొలి రోజునే కాలువలు,బోరవెల్ సమస్యలు పరిష్కరించడం పట్ల స్థానికులు కౌన్సిలర్ చింతల వసంత,నాయకులు చింతల లోకేష్‌ను అభినందించారు.

## ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజా సేవలో ఉండాలి..




ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టాలని మేడ్చల్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి సూచించారు. గురువారం ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు సోమారం గ్రామంలో పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే మల్లారెడ్డిని శాలువతో సన్మానించడం జరిగింది. అనంతరం నిరంతరం ప్రజా సేవలో ఉండాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చాలని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి,బిఆర్ఎస్ మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్,మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సీనియర్ నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,అకిటి నవీన్ రెడ్డి,యూనిస్ పాషా,మాజీ వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్,కరుణాకర్,రాజు,హారత్ రెడ్డి,రాజేందర్, శివ,మహేందర్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి,నిషితారెడ్డి,మాలోత్ రజిత,చిన్నోళ్ల భాస్కర్, బందెల కుమార్,వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కు తోడు మరో ట్రాక్టర్



**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**

కేజీవీల్ ట్రాక్టర్లతో రోడ్లు దెబ్బతింటే జరిమానా విధిస్తామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో నిజాంపేట రైతు గరుగులసుధాకర్ వినూత్నంగా ఆలోచించారు.తన పొలాన్ని దున్నేందుకు కేజీవీల్ అమర్చిన ట్రాక్టర్‌ను రోడ్డుపై నేరుగా నడపకుండా, మరో ట్రాక్టర్ సాయంతో దానిని తరలించారు. గరుగులఅశోక్ కలిసి చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.

## పాతికేళ్ల కల నెరవేరేనా బెల్లంపల్లి,ప్రజల చిరకాల కోరిక తీరేనా.!





**బెల్లంపల్లి,ఫిబ్రవరి26(సూర్య రేఖ)** బెల్లంపల్లి పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ...విద్యార్థుల యువకుల పోరాట ఫలితంగా 1993లో అప్పటి ప్రభుత్వం బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని గుర్తుచేశారు. సింగరేణి ప్రాంతం కావడంతో ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ తదితర కోర్సులను ప్రారంభించి ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు అభ్యసిస్తూ ఉత్తీర్ణులవుతున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా 202627 విద్యాసంవత్సరానికి ఆటోమేషన్ అండ్ రోబోటిక్ కోర్సును రూ.6 కోట్లతో అధునాతన ల్యాబ్ సౌకర్యాలతో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ఇది సంతోషకరమైన పరిణామమని అన్నారు. అయితే కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం మాత్రమే కాకుండా కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు ఎన్నాళ్లుగానో కోరుకుంటున్నారని చెప్పారు.ప్రతి ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇస్తున్నప్పటికీ అమలు మాత్రం జరగలేదని విమర్శించారు.ఇప్పటికీ పాలిటెక్నిక్ స్థాయిలోనే కొనసాగడం వల్ల పేద విద్యార్థులు కరీంనగర్, వరంగల్,హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ చదివే పరిస్థితి లేక సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ప్రభుత్వం తొమ్మిది పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేసినప్పటికీ బెల్లంపల్లి పేరు లేకపోవడం బాధాకరమని అన్నారు.ఇప్పటికైనా మంత్రి,ఎంపీ, ఎమ్మెల్యే,లు ప్రత్యేక చొరవ తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి పాలాభిషేకం..



**చెన్నూర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మైనింగ్,కార్మిక మరియు జియాలజీ శాఖమంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. భీమారం మండల కేంద్రంలోని సుంకరిపల్లి గ్రామానికి చెందిన సెగ్యం లక్ష్మీబొంద్యాలు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి రూ.2 లక్షలు ల్వోసీ మంజూరు చేశారు.మంత్రి సహాయానికి కృతజ్ఞతగా సెగ్యం లక్ష్మీకుటుంబ సభ్యులు కూతురు దుర్గం రజిత,కుమారుడు సెగ్యం అభినవ్ తేజ పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న తమ తల్లి వైద్యానికి మంత్రి సుమారు రూ.6 లక్షల వరకు ఎల్వోసీ మంజూరు చేసి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కొక్కుల నరేష్ మాట్లాడుతూ...వైద్యం కోసం రుణాలు చేయాల్సిన పరిస్థితుల్లో ఎల్వోసీ ఎంతో ఉపయుక్తమని అన్నారు.ముఖ్యంగా నిమ్స్ హాస్పిటల్ లో జరుగుతున్న ఆపరేషన్లకు ఈ సదుపాయం నిరుపేదలకు పెద్ద సహాయంగా నిలుస్తోందని పేర్కొన్నారు.అవసరమైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల ప్రజలకు సూచించారు.అలాగే,మంత్రి సహకారంతో మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి,అత్యవసర సేవల కోసం108 అంబులెన్స్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు గుర్తుచేశారు.మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సూరం శ్యామ్ సుందర్,కోట రాజేష్, కొక్కుల మహేష్,దుర్గం మధుసూదన్,సెగ్యం లింగేష్, కార్తీక్,సంజయ్ మరియు యువకులు కొమ్ము సురేందర్ పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి




క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు..

**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** ఉప్పల్ మీడియా క్లబ్(ప్రింట్&ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ)నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.నూతన కమిటీ స్నేహబంధంతో, సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు.మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్,ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు,ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్ సమస్యలను డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన




చిలుకనగర్ డివిజన్ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జి.రాజుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం డివిజన్ పరిధిలోని వైకుంఠధామంలో కనీస సౌకర్యాల కల్పనతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ విషయమై అధికారులు కూడ సానుకూలంగా స్పందించి వైకుంఠధామంలో కనీస అవసరాల కల్పనకు గాను ప్రత్యేక కార్యచరణ చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అక్కిటి ఆగంరెడ్డి,కొంపల్లి బాలరాజు, నల్లవెల్లి మహేందర్,గండికోట గణేష్, దండగుల శంకర్, అమర్, జంగన్న,జగదీష్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వారోత్సవాలు..




**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** విజ్ఞాన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వారోత్సవాలు జరుగుతున్నాయని సమన్వయ కర్తలు డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్,లు తెలియజేశారు. ఈనెల 25న క్విజ్,26న పోస్టర్ ప్రదర్శన జరిగాయి.ఈనెల28న విజ్ఞానశాస్త్ర విస్తరణలో మహిళలు అనే ఇతివృత్తంగా విస్తరణ ఉపన్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా భౌతికశాస్త్ర సహఆచార్యులు డా.వై. కల్యాణ లక్ష్మి(ఉస్మానియా విశ్వవిద్యాలయం) విస్తరణోపన్యాసం జరుగుతుందని భౌతికశాస్త్ర విభాగ అధిపతి డా.వి.శ్రీనివాసరావు తెలిపారు.ముఖ్యఅతిథి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలు విజయవంతమైనందుకు ప్రిన్సిపాల్ డా.కే.విజయ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్. సత్యనారాయణ,లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు డా.యమునారాణి ,కే.గీత,డా.ఎ.రవిప్రసాద్,లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డా.జి.తిరుపతయ్య, జల్దా విశ్వనాధ్ కుమార్,విజయ్ కుమార్, డా.వెంకటేశ్వర్లు,స్రవంతి,అనూరాధ,అనూష మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ లో ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత వర్క్ షాప్..

**మొయినాబాద్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై టెక్స్ అకాడమీ వారిచే లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఉచిత వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు. ఈ ఉచిత వర్క్ షాప్,లో బాగంగా లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ సివిల్ డిపార్ట్ మెంట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. టెక్స్ అకాడమీ లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థులకు(బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్.కె.సింగ్ మాట్లాడుతూ...ఈ ఉచిత వర్క్ షాప్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఉచిత వర్క్ షాప్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్, మాట్లాడుతూ...ఈ ఉచిత బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ పాత్ర విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచుతుంది. మరియు మేనేజ్ మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసారు. లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఆజం పాషాఖాద్రి,





బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ లో ఉన్న ఉద్యోగాలు,అవకాశాల గురించి తెలియజేశామన్నారు. మధుకర్ సమతం సివిల్ డిపార్ట్ మెంట్ విభాగాధిపతి మాట్లాడుతూ... విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు. షేక్ మొహమ్మద్ నోమాన్(బి.ఐ.ఎం) ఫెసిలిటేటర్ కమ్ టీమ్ లీడ్ మాట్లాడుతూ... బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ సాఫ్ట్వేర్తోసిస్టమ్ డిజైన్ను ఆప్టిమైజ్,సమన్వయ నమూనాలను ఉత్పత్తి చెయ్యా వచ్చు అనీ తెలియాజేసారు. భట్టు అజయ్ కుమార్( ఎం.ఇ.పి.)ఎక్స్ పర్ట్ (ఎం.ఇ.పి.)ఇది మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ సిస్టమ్ల డిజైన్ మరియు ఇన్ స్టలేషన్ పై దృష్టి పెడుతుంది. రెవిట్(ఎం.ఇ.పి.)ఇంజనీర్లు వివిధ రకాల భవన వ్యవస్థలను రూపొందించవచ్చు మరియు కార్యాచరణలను విశ్లేషించవచ్చు అని తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో టెక్స్ అకాడమీ సిబ్బంది,లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ(సివిల్ డిపార్ట్ మెంట్) విభాగం అధ్యాపకులు మారియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**చెన్నూర్,ఫిబ్రవరి(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో అధికారులు పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. గురువారం చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు టి.జి.ఎస్.డబ్ల్యూ.రెసిడెన్షియల్ పాఠశాల/జూనియర్ కళాశాల(బాలికలు)లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో మార్చి16వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో మొత్తం 23పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 5,372మంది,ఒకేషనల్ విభాగంలో 888 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో జనరల్ విభాగంలో 5,227మంది,ఒకేషనల్ విభాగంలో 830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. పరీక్షలను పారదర్శకంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష సమయాల్లో163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేయాలని,పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేయాలని,
ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రశ్నా పత్రాలు,జవాబు పత్రాల సురక్షిత రవాణా కోసం తపాలాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించి,పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ 2026మీడియా డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్,రామగుండం సిపి





**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ )ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 2026 నూతన సంవత్సర మీడియా డైరీని గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝ, జిల్లా డీసీపీ ఎగ్గడి భాస్కర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...ఉద్యోగి,పత్రికా సంఘాల అభివృద్ధికి డైరీలు దిశానిర్దేశం చేసే పత్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి పాత్రికేయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేందుకు డైరీ వంటివి ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. సమాచార సంపదతో నిండిన ఈ మీడియా డైరీ జర్నలిస్టులకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్, రామగుండం సీపీ,డీసీపీలు పేర్కొన్నారు. మీడియా వృత్తిలో బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సేవలను వారు ప్రశంసిస్తూ,ఫెడరేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు,జిల్లా కార్యదర్శి సత్యగౌడ్,లు డైరీలో పొందుపరిచిన విశేషాలను అధికారులకు వివరించారు. ప్రభుత్వ విభాగాలు,ప్రజాప్రతినిధులు, కీలక సంప్రదింపు వివరాలు,మీడియా రంగానికి అవసరమైన చట్టాలు,మార్గదర్శకాలు,క్యాలెండర్ సమాచారం వంటి అంశాలతో ఈ డైరీని సమగ్రంగా రూపొందించామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డైరీ ముద్రణను సంప్రదాయంగా కొనసాగిస్తున్నామని, ఇందులో సంఘ కార్యకలాపాలు,సభ్యుల వివరాలు,వార్షిక ప్రణాళికలను చేర్చినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఏఓ రాజేశ్వర్ రావుకు డైరీ ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శానకొండ శ్రీనాథ్, చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి మడ్డి వేణుగోపాల్ గౌడ్, సభ్యులు సుమన్,సతీష్, ప్రవీణ్,మణిరాజ్, సురేందర్,సుధాకర్ పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు..



**శివంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గోమారం గ్రామానికి చెందిన శ్రీనివాస్–సంధ్య దంపతుల కూతురు శివాని 20వ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు భోజన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం,మరియు ఆనందంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని శివాని తెలిపారు. నేటి యువత పుట్టిన రోజు వేడుకలకు దుబారా ఖర్చులు చేయకుండా శివానిని ఆదర్శంగా తీసుకొని యువతి,యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలి,అనాధ పిల్లలు శివానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనాధ పిల్లలు శివాని పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## దోబి ఘాట్ స్థలం పరిశీలనఅధికారుల సానుకూల స్పందన



**చెన్నూర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** దోబి ఘాట్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని సంబంధిత అధికారులను కోరిన నేపథ్యంలో,రెవెన్యూ అధికారులు గురువారం తమ సమయాన్ని కేటాయించి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యను సానుకూలంగా స్వీకరించిన అధికారుల తీరును ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా చెన్నూర్ 18వ వార్డ్ కౌన్సిలర్ మరియు బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ మాట్లాడుతూ...దోబి ఘాట్ ఏర్పాటుతో వార్డు ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి స్థలం కేటాయించాలని అధికారులను కోరారు. ప్రభుత్వ యంత్రాంగం సహకరించి సమస్య పరిష్కారానికి ముందడుగు వేయడం సంతోషకరమని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారుల సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దేవర శ్రీనివాస్ కొడుకు వివాహా వేడుకల్లో నూతన జంటను ఆశీర్వదించిన



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** నా కొడుకు వివాహానికి వచ్చి ఆజంటను ఆశీర్వదించండి అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు దేవర శ్రీనివాస్ పిలుపు ఆహ్వానం మేరకు శుభం కన్వెన్షన్ సెంటర్ వివాహం వేదికగా హరి హరన్ కు పూజితతో జరిగిన వివాహానికి కేంద్ర బొగ్గుగనుల మంత్రి కిషన్రెడ్డి పాల్గొని నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో,పిల్లాపాపలతో,సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ ఆశీర్వదించి,దేవర వారి ఆతిధ్య స్వీకరించారు. ఈ వేడుకల్లో బీజేపీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు,వ్యాపారవేత్త దేవర వంశీ తదితర నాయకులూ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం గోడ ప్రకటన ఆవిష్కరణ..



**చెన్నూర్,ఫిబ్రవరి26 (సూర్యరేఖ)** చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మార్చి2 సోమవారం చెన్నూరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించనున్న ఉచిత నేత్ర వైద్య శిబిరం గోడ ప్రకటనను పట్టణ వృత్తాధికారి బాన్సిలాల్,ఉప నిరీక్షకుడు శ్యామ్ పటేల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మార్చి2వ తేదీన సోమవారం నిర్వహించబడనున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాడి తిరుపతి, కార్యదర్శి సౌడం శ్రీనివాస్, సభ్యులు జక్కుల సత్యనారాయణ,సౌడం సంతోష్,ఎన్నం సతీష్, దుర్గాప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ డాక్టర్ మాకు వద్దు..

**మందుల కోసం వస్తే బీరువాకు తాళం డ్యూటీకి హాజరుకాని వైనం..**

**డాక్టర్ నిర్లక్ష్యంతో మూగజీవాలు బలి..**

**డాక్టర్ ను మార్చాలంటున్న రైతులు..**





**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మందులో ఉన్న ఇవ్వడంలేదని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కనకరాజు ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జీవాలకు నట్టల మందు ఇవ్వాలని, వెటర్నరీ డాక్టర్ ను అడగగా నీకు జీవాలు లేవు అని రైతుపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని రైతు ఆవేదన చెందాడు.గొర్రె పిల్లలకు నట్టల నివారణ మందులు వెయ్యాలని అడగగా నిర్లక్ష్యం వహిస్తూ పశువుల దవకాన ఉన్నటువంటి బీరువాకు తాళం వేసుకున్నాడు.దీంతో సరైన సమయంలో మందులు అందించకపోవడంతో గొర్రె పిల్ల చనిపోవడంతో గొర్రె పిల్లను హాస్పిటల్ వద్దకు తీసుకువచ్చి గొర్రెల కాపరి బోరున విలపించాడు.గతంలో ఈ దవకానలో పనిచేసిన వైద్యులు సకాలంలో సరిపడ మందులను ఇచ్చి మావంటివారికి అభివృద్ధికి కృషి చేస్తే ఇందుకు విరుద్ధంగా ఇప్పుడు ఉన్నటువంటి డాక్టర్ మణికుమార్ వ్యవహరిస్తున్న తీరుపై మండలంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ డాక్టర్ వద్దంటూ ఇతని స్థానంలో మరో డాక్టర్ ను నియమించాలని సదర్ రైతు డిమాండ్ చేశారు.ఈ డాక్టర్ వచ్చి నుండి మండలంలో చాలా జీవాలు చనిపోయాయని రైతులకు అందుబాటులో లేని డాక్టర్ ఉన్న ఒకటే లేకున్నా ఒకటే అంటూ రైతులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష,నిర్లక్ష్యం విడనాడాలి..సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మామిడి సోమయ్య**

**వికారాబాద్ జిల్లాలో ఫెడరేషన్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు..**






**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షత,నిర్లక్ష్యపు వైఖరిని విడనాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడూతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని,ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాల్సిన పాత్రికేయులు తమ సమస్యలపై రోడ్లపైకొచ్చి ఆందోళన చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల గడుస్తున్నా ఇప్పటివరకు జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉండిపోయిందని ధ్వజమెత్తారు. అక్రెడిటేషన్ కార్డుల్లో కోత లేకుండా 252 జీవోను సమూలంగా సవరించి,అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వం జర్నలిస్టుల కోసం ప్రకటించిన మ్యానిఫెస్టో అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల పట్ల గతంలో ఎన్నడూ లేని వివక్ష కొనసాగుతుందని, అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను గందరగోళం చేసి జర్నలిస్టులను ఆందోళన వైపుకు నెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వ వివక్షత,నిర్లక్ష్య వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తం గా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేంగా పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్,రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, వికారాబాద్ జిల్లా నాయకులు లాలయ్య,కృష్ణ, ఆంజనేయులు,నర్సింహులు, సత్యనారాయణ, రాజు, మాణిక్యం, అరుణ్, రామకృష,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు..**

టీడబ్ల్యుజేఎఫ్ వికారాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీని ఏర్పాటు చేశారు.జిల్లా కన్వీనర్ గా కే.లాలయ్య,కోకన్వీనర్లుగా ఎం.కృష్ణ,వై. ఆంజనేయులు,బి.నర్సింలు, సత్యనారాయణ,రాజు,తదితరులు కమిటీలో ఉన్నారు.

## అంబరాన్నంటిన సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ 22వ వార్షికోత్సవ సంబరాలు..




**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి26(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని సరస్వతి విద్యానికేతన్ హైస్కూల్ 22వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్ యందలి సైఫాబాద్ ప్రాంతంలోని రవీంద్రభారతి వేదికగా పాఠశాల పాఠశాల ఇన్చార్జ్ కే.మహేశ్వరీ పర్యవేక్షణలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలతో వేడుకులు అత్యంత వైభవంగా సంబరాలు అంబరాన్ని తాకాయి.ఈవార్షిక కోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా అంబర్పేట ఎమ్మెల్యే కలేరు వెంకటేశం,గౌరవనీయ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వం,కమిషనర్ ఆఫ్ కాలేజి ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్,అతిథులుగా ట్రస్మా హైదరాబాదు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గాలయ్య,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కమిటీ అధ్యక్షులు రవికుమార్ కాపూరి,ఆసిఫ్ నగర్ మండల కార్యదర్శి టి.జితేందర్ సింగ్,మానవ హక్కుల కార్యకర్త పి.ఎం.రాజు,టిడిపి జియాగూడ డివిజన్ అధ్యక్షుడ కలేరు నర్సింగ్ రావు,అంబర్పేట్ క్షత్రియ రాజ్పుత్ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి ఠాకూర్ రఘునందన్ సింగ్,యోగా గోల్డ్ మెడల్ గ్రహీత సందీప్ కుమార్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి,విద్యార్థుల స్వాగత గీతతో వేడుకలను ప్రారంభిం చారు.సరస్వతీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే అతిథులను వేదికపైకి సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించి,పుష్ప గుచ్చాలు అందజేశారు. రవీంద్రభారతి వేదిక గురువారం విద్యార్థుల కేరింతలు,సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో మార్మోగింది.కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల అద్భుత నృత్య ప్రదర్శనలతో అట్టహాసంగా సాగింది.విద్యార్థుల తల్లులు సైతం నృత్య ప్రదర్శనలో పాల్గొని అందరినీ ఆశ్చర్యపరిచారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వేడుకను వీక్షించి చిన్నారులను ఆశీర్వదించారు.

పాఠశాల ఆకాడమిక్ ప్రగతిని దృశ్యరూపంలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీల్,శ్వేతా తోరేన్,సుశాంత్ తోరేన్ తదితర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నర్సరీ మొక్కలు ధ్వంసం!





**ధన్వాడ మండల కొండ్రోన్ పల్లె గ్రామంలో ఘటన**

**ధన్వాడ,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండ్రోన్ పల్లె గ్రామంలోని నూతన నర్సరీలోని మొక్కలను ధ్వంసం చేసి అక్కడున్న ఎరువులను ఎత్తుకెళ్లి పోయారని కొండ్రోన్ పల్లె గ్రామ సర్పంచ్ పి .సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.కొండ్రోన్ పల్లె గ్రామానికి గతంలో ఊరికి చాలా దూరంలో గుట్టపై నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర నీటి ఇబ్బందులు తలెత్తడంతో మండల ఎంపీడీఓ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు గోటూర్ మరియు కొండ్రోన్ పల్లె గ్రామాల మధ్యలో ఉన్న రైతు వేదిక పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మండల సర్వేయర్ చూపించడం జరిగింది.అక్కడ ప్రభుత్వ స్థలాన్ని చదును చేసి బుధవారం దాదాపుగా ఒక వెయ్యి మొక్కల్ని నర్సరీలో పెట్టడం జరిగింది.అయితే గురువారం ఉదయం గోటూర్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ తో పాటు ఆమె భర్త చంద్రమౌళి,గౌనీ నాగేశ్వర్ రెడ్డి,పల్లమర్రి వెంకట్ రెడ్డి (మాజీ ఉపసర్పంచ్ గోటూర్),వీరితో పాటు దాదాపుగా 60మంది ఉపాధి హామీ కూలీలను,మరియు గ్రామంలోని కొంతమంది వ్యక్తులు వచ్చి మద్యం మత్తులో కొండ్రోన్ పల్లె గ్రామ పంచాయతీ సిబ్బందిపై దాడి చేసి,భయభ్రాంతులకు గురి చేసి,నర్సరీ మొక్కలు ధ్వంసం చేసి,అక్కడ ఉన్న ఎరువులను,ఇతర సామాగ్రిని ఎత్తుకెళ్లి పోయారని సుధాకర్ తెలిపారు.ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందని సుధాకర్ తెలిపారు.బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బస్సు సౌకర్యం కోసం చెట్ల కొమ్మలు తొలగింపు..



**నిజాంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి, తిప్పనగుల్ల,కల్వకుంట,నార్లపూర్ గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కల్పించడంతో తిప్పనగుల్ల,షౌకత్ పల్లి, గ్రామాల నాయకులు బస్సు సౌకర్యం కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను తొలగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామానికి రెండు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో పాఠశాల కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఇట్టి సమస్యను పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బస్సు సౌకర్యం కోసం రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెట్ల కొమ్మలను తొలగించామన్నారు.బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూర రాములు, రమేష్,యాదగిరి,రెడ్డి శెట్టి రవీందర్, రాజునాయక్, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**



**వెల్దుర్తి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** రైతులు సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ అన్నారు. గురువారం నర్సాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నర్సాపూర్ నియోజకవర్గ స్థాయిలోని రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి హాజరై రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు.ఇందులో భాగంగా వెల్దుర్తి మండలంలోని బండ పోసానిపల్లి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి. ఎద్దులపల్లి గ్రామానికి చెందిన పోతారెడ్డి నెల్లూరు గ్రామానికి చెందిన కొండల్ రెడ్డి,రైతులకు రోటవేటర్ లను జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి,వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారిని ఝాన్సీ ఆధ్వర్యంలో పనిముట్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మరి కొంతమంది రైతులకు పంపిణీ చేయాల్సిన పనిముట్లను త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,తదితరులు. పాల్గొన్నారు

## కల్లూరు మున్సిపాలిటీలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే



**ఖమ్మం,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** కల్లూరు మున్సిలిటీ 9వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కోలా రామారావు,ఉషారాణి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కడారి వెంకటేశ్వరరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైరా,కుమారుడు శివరామకృష్ణ,వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టారాగమయి దయానంద్ ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపీడీఓ,ప్రభుత్వ అధికారులు,కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ కోటేశ్వరి, కల్లూరు ఏఎంసి,చైర్మన్ నీరజ చౌదరి,సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,కళ్యాణ వెంకటేశ్వరరావు,యార్క్ వెంకట్ రెడ్డి,శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్స్,సత్తుపల్లి మండలం,పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జోరు..





**కోట్ల రూపాయల పనులకు శ్రీకారం ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి26(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కాసిపేట మండలంలోని తాటిగూడ గ్రామపంచాయతీలో ఇరవై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పరిపాలన సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని అన్నారు.అదేవిధంగా కాసిపేట మండలంలోని కల్లంగూడలో ప్రజా నిర్మాణ శాఖ రహదారి నుంచి గ్రామం వరకు ఒక కోటి ముప్పై తొమ్మిది లక్షల రూపాయలతో నిర్మించనున్న దృఢ రహదారి పనులకు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టారు.రహదారి నిర్మాణంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రాంతీయ రహదారి నుంచి కొత్త తిరుమలపూర్ వరకు ఒక కోటి నలభై మూడు లక్షల రూపాయలతో నిర్మించనున్న మరో దృఢ రహదారి పనులకు కూడా శంకుస్థాపన చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాసిపేట మండలంలోని మద్దిమాడ గ్రామపంచాయతీలో ఇరవై లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని కూడా ప్రారంభించారు.గ్రామాల్లో రహదారులు, భవనాలు, తాగునీరు,విద్యుత్ వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన సంకల్పమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సర్పంచులకు అభినందనలు తెలియ జేస్తూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ సర్పంచులు, సంబంధిత అధికారులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కీలక ఖనిజరంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం..




**ప్రభుత్వ,ప్రైవేటు ఖనిజ పరిశ్రమలు కలిసి పనిచేస్తే కీలక ఖనిజరంగంలో మనదే అగ్రస్థానం..**

**కీలక ఖనిజ రంగ అభివృద్ధికి తన వంతుగా సింగరేణి కృషి..**

**హైదరాబాద్ లో నీతి ఆయోగ్ కీలక ఖనిజ కమిటీ సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు..**

**మందమర్రి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** నేటి ఆధునిక ప్రపంచంలో కీలక ఖనిజాలకు అధిక ప్రాధాన్యత ఉందని,కీలక ఖనిజ రంగంలో భారత్ ను స్వయం సమృద్ధి దేశంగా రూపుదిద్దడానికి దేశంలోని ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కమిటీ అభిప్రాయపడింది.హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కమిటీ ఛైర్మన్ డాక్టర్ డీకే సింగ్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో భారతదేశంలో కీలక ఖనిజాల ఆవశ్యకత,లభ్యత, కీలక ఖనిజాల అన్వేషణ,అందుకు గల అవకాశాలు, వివిధ ప్రభుత్వ మైనింగ్ సంస్థలు తీసుకోవలసిన చొరవ,బాధ్యతలు తదితర అంశాలపైన లోతుగా చర్చించారు.కమిటీ మెంబర్ సెక్రటరీ,నీతి ఆయోగ్, డిప్యూటీ అడ్వైజర్ మినరల్స్ ఆర్ శరవణభవన్, సభ్యులుగా ఉన్న సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి,ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు.కేంద్ర నీతి ఆయోగ్ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సింగరేణి సంస్థ ఛైర్మన్ కూడా సభ్యులుగా ఉన్నారు.కనుక ఈసారి ఈ సమావేశాన్ని సింగరేణి ఆతిథ్యంలో నిర్వహించడం జరిగింది.సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమావేశానికి స్వాగతం పలుకుతూ దేశంలో గల ప్రాథమిక,ద్వితీయ కీలక ఖనిజ వనరులను కనుగొనడానికి ఏర్పాటు చేసిన ఈ కమిటీ దేశ కీలక ఖనిజ అవసరాలు తీర్చడంలో తమ వంతు కృషి చేస్తుందని,దీనికి సింగరేణి సంస్థ తన సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు,బ్యాటరీలతో నడిచే వాహనాలు,ఎలక్ట్రానిక్ రంగ విస్తరణలో,రక్షణ రంగంలో కీలక ఖనిజాల అవసరం ఎంతో ఉందని,దేశంలో కీలక ఖనిజాల వనరులు ఉన్నప్పటికీ,వాటి మైనింగ్ జరగటం లేదని కాబట్టి ప్రస్తుతం విదేశాల నుండి కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నామని కమిటీ అభిప్రాయపడింది.ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ప్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె వెంకటేశ్వర్లు,జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్, జీఎం(ఎక్స్ప్లోరేషన్) బి. శ్రీనివాసరావు,ఐఎంఎంటీ, కోల్ ఇండియా, సీఎస్ఐఆర్-సీఈసీఆర్ఐ (కరైకుడి),గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్,అదానీ,వేదాంత, లాయిడ్ మెటల్స్,హిందాల్కో,హిందుస్తాన్ జింక్,సన్ టెక్నాలజీస్ (చెన్నై)తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన నెమలి అనిల్ కుమార్




**ఉప్పల్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** "ప్రజాదర్బార్" కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ కలిశారు.మల్లాపూర్ డివిజన్ లో విస్తృతంగా నిర్వహిస్తున్న బస్తీబాట కార్యక్రమంలో వెలువడిన ప్రధాన సమస్యలను పరమేశ్వర్ రెడ్డిదృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సద్గుణ,మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,జాయింట్ సెక్రటరీ వుండం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపల్ ఛైర్మన్ 18వ వార్డులో పర్యటన..




**ఖమ్మం,ఫిబ్రవరి 26(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో వార్డులో ఉన్న సమస్యలను వీధులలో తిరుగుతూ పరిశీలించి సమస్యలపై గ్రామ ప్రజల సమక్షంలో తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెక్నో ప్రింటింగ్ ప్రెస్ అధినేత వి.నాగిరెడ్డి ఆహ్వానించి మున్సిపల్ ఛైర్మన్ ధరావత్ మోహన్ నాయకు,వైస్ ఛైర్మన్ శీలం కోటేశ్వరి,లు శాలువతో సత్కరించి తేనేటి విందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, దోసపాటి శ్రీనివాసరావు,ధరావత్,రవికుమార్,యాస శ్రీకాంత్, జనార్ధన్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్రిక ప్రకటన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**రామగుండం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంచిర్యాల పట్టణం లోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ తానై సొంత ఇంటి మనిషిలా..



**శివంపేట,ఫిబ్రవరి26 (సూర్యరేఖ)** మనోరబాద్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన సాధుల వెంకటేష్ చాలా రోజుల నుంచి ఇంటి తలుపుల గురించి ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకొని గ్రామ సర్పంచ్ పుట్ట వినోద-మహేందర్ స్పందించి సొంత ఖర్చులతో బిగించడం జరిగింది.ఈ సందర్భంగా పుట్ట వినోద్ మహేందర్ మాట్లాడుతూ... గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరి అవసరానికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## పాంబండ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం..



**శివంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** శివ్వంపేట మండలం పాంబండ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల సిబ్బంది తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుమ్మల రుత్విక్ వ్యవహరించగా అశ్వంత్,వరుణ్ తేజ్,సుశాంత్, తరుణ్,సారిక,రమ్య,ప్రణీత, దీక్షిత, అద్వైత,రక్షిత మరియు స్పందన ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విజయ్ కుమార్,శ్రీనివాస్ పర్యవేక్షించారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా గూడూరు గురుపీఠం..

**ట్రస్ట్ ఛైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్**




**శివంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉండాలని సంకల్పంతో గురుపీఠం నిర్మించడం జరిగిందని,గురు పీఠం ట్రస్ట్ ఛైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు.అనతి కాలంలోనే నిర్మితమైన గూడూరు గురు పీఠంలో శుద్ధ నవమి గురువారం సందర్భంగా శ్రీగురు పీఠంలోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీశిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజకత్తువులు ఘనంగా వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. అంతరం గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్,రమాదేవి పుణ్య దంపతుల సహకారంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.గురుపీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్,స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్,జిన్నారం పెద్దగోని సూర్యంగౌడ్, లిఖిత, సురేందర్ గౌడ్,రాజేందర్ రెడ్డి,చిన్న,మరియు దత్తాత్రేయ భక్తులు,సాయిబాబా భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన ప్రముఖ సంఘ సేవకులు..



**శివంపేట,ఫిబ్రవరి26 (సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజ కవర్గం శివంపేట్ మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన" కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పిల్లి సాయిలు కుమారుడు పిల్లిమధు కూతురు సారీ ఫంక్షన్ కి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు,కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ హాజరై ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో కుమ్మరి నాగరాజు,పిల్లి వెంకటయ్య,రాములు,గాండ్ల దాసు,పిల్లి సుధాకర్, పిల్లి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# సగర సంగం ఐక్యతకు ప్రతీకగా సాయికుమార్‌భార్గవి వివాహ వేడుక

రేగోడు మండలం ఆరు ఇటిక్యాలలో జరిగిన సాయికుమార్ భార్గవి వివాహం కేవలం రెండు హృదయాల కలయిక మాత్రమే కాదు సగర సమాజ ఐక్యత బంధుత్వ బలం సామూహిక ఆత్మీయతకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిన మహోత్సవంగా మారింది. జిల్లా మండల స్థాయి సగర సంఘం నాయకులు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడంతో ఆ వేడుక సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

**రామాయంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** నేడు సాయికుమార్‌భార్గవి వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.ఈ శుభసందర్భం కేవలం ఒక కుటుంబ వేడుకగానే కాకుండా,సగర బంధుత్వ ఐక్యతను ప్రతిబింబించిన సామూహిక కార్యక్రమంగా నిలిచింది.వివాహానికి రేగోడ్ మండల సగర సంగం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ముఖ్యంగా సగర మెదక్ జిల్లా అధ్యక్షులు సందిలా సాయిలు,రేగోడ్ మండల సగర సంగం అధ్యక్షులు సాయిలు సగర,ఉపాధ్యక్షులు శివకుమార్ సగర,కోశాధికారి ఆంజనేయులు సగర, ప్రధాన కార్యదర్శి రాజుసగర హాజరై తమ ఆశీస్సులు అందించారు. అలాగే సగర సంగం సభ్యులు శ్రీనివాస్ సగర రాములు శంకరయ్య సాయిలు స్వామి, మల్లేష్,మోహన్ రాజు దశరత్ పండు ప్రవీణ్ తదితరులు పాల్గొని వివాహ వేడుకకు మరింత శోభ తీసుకొచ్చారు.పెద్దల ఆశీస్సులు, బంధుమిత్రుల సందడి మధ్య వివాహం సాంప్రదాయ పద్ధతిలో జరిగింది.ఈ సందర్భంగా సగర సంఘ నాయకులు మాట్లాడుతూ.



“సమాజంలో ఐక్యత,పరస్పర ఆదరణ,సామూహిక భాగస్వామ్యం అవసరం.ప్రతి కుటుంబ శుభకార్యంలో సగర సంగం సభ్యులు ఒక కుటుంబంలా కలిసివచ్చే సంప్రదాయం అభినందనీయం”అని పేర్కొన్నారు.వివాహ వేడుక స్నేహపూర్వక వాతావరణంలో సాగి,సగర సమాజ ఐక్యతను మరోసారి ప్రతిష్ఠాత్మకంగా చాటింది.

## ఘనంగా మొదటి పుట్టినరోజు వేడుకలు..



**శివంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**
శివంపేట మండలంలోని దొంతి గ్రామానికి చెందిన చేనగారి సత్తయ్య-మంగమ్మ కుమారుడు జనగారి ధనలక్ష్మి-బాలకృష్ణ కుమార్తె మోక్షిత మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోక్షితతో తండ్రి చిన్నగారి బాలకృష్ణ మొక్కను నాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ పుట్టినరోజు నా ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.పుట్టినరోజు వేడుకలలో మోక్షిత పిన్ని బాబాయిలు నాగలక్ష్మి, నాగరాణి,తదితరులు పాల్గొన్నారు.

## “అరైవ్‌అలైవ్” రెండో విడతలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు..

**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం..**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీచౌరస్తాలో గురువారం “అరైవ్‌అలైవ్”రెండో విడత కార్యక్రమంలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం,ప్రతి వాహనదారుడు సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడం ప్రధాన లక్ష్యంగా గురువారం ఈ తనిఖీలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రాణం కన్నా విలువైనది ఏదీ లేదని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.సురక్షిత ప్రయాణం ద్వారా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్,ఏసీపీ ప్రకాష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత చరిత్ర కలిగిన ప్రాంతం “గాంధారి ఖిల్లా“

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** జిల్లాలోని మందమర్రి మండలంలోని గాంధారి ఖిల్లాకు మహోన్నత చరిత్ర ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో నాయక్పోడ్ సేవా సంఘం ప్రతినిధి పల్ల సత్యనారాయణ,పుస్తక రచయిత మేసినేని రాజన్న, నాయక్పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధి గంజి రాజన్న,జిల్లా ప్రతినిధులు పెద్ది రాజన్న,గాంధారి మైసమ్మ ఆలయ కమిటీ ప్రతినిధి దైనేని రమేష్,లతో కలిసి గాంధారి ఖిల్లా చరిత్ర భాగం-1పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పూర్వకాలం ఈ ప్రాంతంలో పాండవులు పర్యటించినట్లు చరిత్ర ఉందని, గిరిజనులు పాండవులను ఆరాధ్య దైవాలుగా కొలుస్తారని తెలిపారు.తెలంగాణలో వనదేవతలను కొలిచే ఆచారం ప్రసిద్ధి పొందిందని,ఈ క్రమంలో గాంధారిఖిల్లా మైసమ్మను దేవతగా కొలుస్తారని తెలిపారు.మహోన్నత చరిత్ర కలిగిన గాంధారి ఖిల్లా ప్రాంత వైభవాన్ని,చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పుస్తక రచన చేయడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ,మంచిర్యాల డీసీపీ భాస్కర్,ఏసీపీ ప్రకాష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను,సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని,వారికి అవసరమైన అన్ని



సౌకర్యాలను కల్పించడంలో పోలీసుశాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీపీ వెంట మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, మంచిర్యాల ఏసిపి ఆరు ప్రకాష్,ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,పట్టణ సిఐ ప్రమోదరావు,ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గొల్పర్తిలో విషాదం

**అకాల మరణంతో కుటుంబం వీధిన పడగా, కౌన్సిలర్ గజవాడ నాగరాజు భరోసా ఇచ్చారు.**

**రామాయంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధి గొల్పర్తి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన బెస్త రాములు అకాల మరణం చెందడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఇంటి ఆధారస్తంభం ఒక్కసారిగా కూలిపోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు గ్రామాన్ని కదిలించాయి. జీవనోపాధి కోల్పోయిన ఆ కుటుంబం భవిష్యత్తు అనిశ్చితిలోకి జారిపోయింది.ఈ విషాద వార్త తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెంటనే ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు.స్పందనలో ఆలస్యం చేయని కౌన్సిలర్ బెజవాడ నాగరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా రూ.5,000 నగదు అందజేశారు. అదేవిధంగా 50 కిలోల బియ్యం అందజేస్తానని హామీ ఇచ్చారు.“బెస్త రాములు కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటా నని,ఈ కష్ట



సమయంలో వారు ఒంటరిగా లేరని తెలుసుకోవాలని నాగరాజు భావోద్వేగంగా పేర్కొన్నారు. ఆయన మాటలు కుటుంబ సభ్యులకు కొంత ధైర్యాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో గుల్పర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రం సత్యనారాయణ,సాదుల పరుశురాం,తోటవాలి యాదగిరి పచ్చంటి రాము, పచ్చంటి యాదగిరి,చింతకింది సీను తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ,అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.ఒక కుటుంబం అకస్మాత్తుగా ఆధారాన్ని కోల్పోయిన వేళ, ప్రజాప్రతినిధులు చూపిన తక్షణ స్పందన గ్రామంలో చర్చనీయాంశమైంది.

## తమిళగాంధీ నల్లకన్ను మరణం తీరనిలోటు

**-సీపీఐ నాయకుల నివాళులు**




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (సూర్య రేఖ) :** ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు,సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, 101సంవత్సరాలు జీవించిన తమిళగాంధీ నల్ల కన్ను మరణించడం బాధకరమన్నారు.తమిళ ప్రజలకే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ సిపిఐ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో సీపీఐ రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సమావేశానికి మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి,జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ...1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అవమానాలకు గురై తన17వ ఏటలో సిపిఐ సభ్యత్వాన్ని తీసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేశారని దానికి గుర్తింపుగా తమిళనాడులో ప్రజలు వారిని తమిళ గాంధీగా పిలుచుకుంటారని అన్నారు.మండల కార్యదర్శి కన్నవారి నరసింహారెడ్డి మాట్లాడుతూ...ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ నల్ల కన్నును ఎంతో గౌరవించేవారని, ముఖ్యంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని అదేవిధంగా స్టాలిన్ నల్లకన్నును ముఖ్యమంత్రి అయ్యాక ఆశీర్వాదం తీసుకున్నారని,ఇలా తమిళ ప్రజలు మొత్తం నల్ల కన్నును ఒక గొప్ప నాయకుడిగా భావించే వారిని కానీ వారు నేడు అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు,ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరనిలోటని అన్నారు.జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించాక కూడా వారి మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసి ఇచ్చి మరణాంతరం కూడా ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని కొనియాడారు.అలాంటి వారు నడిచిన మార్గంలో సిపిఐ కార్యకర్తలు నడిచి వారు కలలు కన్నాసమ సమాజం కొరకు పాటుపడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిలు ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి,సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి,ఏఐటీయూసీ కుక్కునూరు వాణి సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి. సత్యం,ఎర్రబోడు కార్యదర్శి పాండు కేవన్ చారి మండల కౌన్సిల్ సభ్యులు సిపిఐ నాయకులు శ్రీను,శంకర్, రాజు మహేంద్ర, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

**బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శామల్ రాజ్ గుబ్బంపల్లీ**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)**నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతర సందర్భంగా దర్శనం చేసుకుని మొక్కుకుందామని వెళ్లిన అగ్రామ చాకలి చంద్రకళ,మౌనిక,భర్త గణేశ్ కుటుంబం మీద కుల వివక్షతో ఆదిపత్య కులం వారు దాడి చేసి రెండు నెలల పసి పాపను చంపడం బాధకరమని బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శామల్ రాజ్ గుబ్బంపల్లీ అన్నారు.ఈ వార్త తనను ఎంతో దిగ్భ్రాంతికి గురి చేసిందని వివరించారు. ఈ దుర్మార్గపు కులహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివరించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..దర్శనం లేకున్నా మాయే అని అక్కడికి వెళ్ళకుండా ఉన్నా ఆ చిట్టి తల్లీ బలికాకుండా ఉండేదన్నారు.స్వామివారు తన దర్శ నానికి వచ్చిన ఆకుటుంభం ఆ కుల అహంకారుల దాడి నుండి కాపాడలేకపోయారన్నారు.పసి బిడ్డ ప్రాణాలు కాపాడలేక పోయారన్నారు.దీంతో ఈ దేవుళ్ళు కల్పితాలనడానికి బలం చేకూర్చుతుందన్నారు.ఏ మతం వారి దేవుళ్ళ కోసమైనా మనషులే ఖర్చు పెట్టుకుని ఎంతో కొంత నష్టపోతారే గానీ దేవుళ్ళు మనుషులకు ఏమీ ఇవ్వరని అన్నారు. లోకంలో మనుషులు కొలిచే ఆరాధించే అందరి మతాల దేవుళ్ళు ఏదో ఒక వర్గం వారు తమ స్వార్థం కోసం సృష్టించుకున్న కల్పితాలే అన్న అభిప్రాయం కలుగక మానదన్నారు.ఈ దారుణానికి




ఒడిగట్టిన కులహంకారుల మీద కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** గోదావరి పుష్కరాల నిర్వహణకు పూర్తి కార్యచరణ సిద్ధం చేయగలరు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,లతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై దేవాదాయ పోలీస్ రెవెన్యూ, వైద్య,విద్యుత్, మత్స్య, నీటిపారుదల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గోదావరి పుష్కరాలు దక్షిణాది కుంభమేళా తరహాలో ఉంటాయని,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి నది పరివాహకంలో అనువైన ప్రాంతాలలో పుష్కరాల ఏర్పాట్ల కొరకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా జిల్లాలోని గోదావరి నది తీర ప్రాంతాలలో పుష్కర ఘాట్ల ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణ సిద్ధం చేయాలని తెలిపారు.అధిక సంఖ్యలో మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర స్నానాలు ఆచరిస్తారని,తరువాత గూడెంలో అధిక సంఖ్యలో భక్తులు పుష్కర స్థానాలకు హాజరవుతారని తెలిపారు.పార్కింగ్, హోల్డింగ్ ఏరియా,పండల్ ఏర్పాటు,పారిశుధ్య నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు,ప్రజా రవాణా వ్యవస్థ,డ్రోన్ ద్వారా పర్యవేక్షణ,పుష్కర ఘాట్ ప్రాంతాలలో లైటింగ్,త్రాగునీటి ఏర్పాట్లపై ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,ఈ విషయమై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రితో సమీక్ష ఉంటుందని తెలిపారు.ఈ మేరకు రెవెన్యూ,పోలీస్ శాఖల సమన్వయంతో ప్రతిపాదనలు,కార్యచరణ సిద్ధం చేసి అందించాలని తెలిపారు.పుష్కరాలలో భక్తుల సంఖ్య అంచనా ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని,ఈ క్రమంలో మంచిర్యాలలో 2లక్షల మంది,వేలాలలో 50వేల మంది,చెన్నూరు ప్రాంతంలో సైతం అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. నీటిపారుదలశాఖ నివేదిక ఆధారంగా నూతన ఘాట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వెలుతురు, పారిశుధ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కార్యచరణ రూపొందించాలని తెలిపారు.భక్తుల సంరక్షణ దిశగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పుష్కర స్నానాల ప్రాంతాలలో గజా ఈతగాళ్లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని,పుష్కరాల నిర్వహణ కొరకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతుందని తెలిపారు.కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ. గోదావరి పుష్కరాలకు అంచనాలకు మించి భక్తులు వచ్చే అవకాశం ఉందని,కార్యచరణ రూపొందించడంలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు.అన్ని శాఖల స వ ు న్వ య ం ం తో కా ర్య చ ర ణ రూపొందించాలని,పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తదనగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.పుష్కర ఘాట్ల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మెదక్ గా తీర్చిదిద్దడం లక్ష్యంగా విస్తృత తనిఖీలు

ప్రజా ఆరోగ్య వ్యవస్థను మరింత పటిష్ట పరిచే లక్ష్యంగా ముందుకు..

సిబ్బంది సమయపాలన,రోగులకు అందిస్తున్న వైద్య సేవలు..

ఆస్పత్రి పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ జిల్లాలో మెరుగైన వైద్యం..

జిల్లాలోని పేద ప్రజలకు మరింత ఉచిత,నాణ్యమైన వైద్యం అందాలి..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..

అర్ధరాత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్,వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు..

రాత్రి 12గంటల సమయంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శన..





**రామాయంపేట,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** అర్ధరాత్రి 12గంటల సమయంలో రామాయణపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించగా నైట్ డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు,నర్సులు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు.రోగులకు అందిస్తున్న ఎమర్జెన్సీ కేసుల వివరాలు,ఆస్పత్రి పనితీరు సుదీర్ఘంగా పరిశీలించారు.అనంతరం సుమారు ఒంటిగంట ప్రాంతంలో తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి అప్పుడే ప్రమాదవశాత్తు గాయాలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగితో మాట్లాడటం జరిగింది.ఆసుపత్రులలో ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి విభాగాలను పరిశీలించడం జరిగింది. విధులలో ఉండాల్సిన డాక్టర్లు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల హర్ష వ్యక్త చేశారు.రాత్రి రెండు గంటల సమయంలో నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి చేరుకొని అన్ని విభాగాలు పరిశీలించి డెలివరీ కేసులను వాకబు చేసి,ఒక డెలివరీ కేసు సంబంధించి మంచి చికిత్స అందించాలి సిబ్బందికి సూచించారు.




అనంతరం కౌడిపల్లికి పిహెచ్ సికి చేరుకొని విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఉన్నారా లేరా అని ఆరా తీశారు. అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలో అన్ని వైద్య శాలల్లో డాక్టర్,స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది,ఇతర వైద్య సిబ్బంది అందరూ విధుల్లో నిమగ్నం అయినందున హర్షం వ్యక్తం చేస్తూ ..జిల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో సెలవు రోజుల్లో పండుగ పూట కూడా ఎప్పుడూ ఆకస్మిక తనిఖీ చేసిన కూడా ఆరోజు విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు.ఇదే స్ఫూర్తితో ఇంకా మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వం - కార్యకర్తకు భరోసా

## ఉద్యమిలను తయారు చేసే సామర్థ్యం సాధకులదే

**గోనెగండ్ల :** జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజక వర్గపు ఇంచార్జీ శ్రీశైలం దేవస్థాన పాలక మండలి సభ్యురాలు రేఖగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం రోజు జనసేన సాధక్ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు సభ్యత్వం ఎంతో భరోసా కల్పిస్తుందని, పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే వారిని సభ్యత్వాలు చేయించే వారిని పార్టీ సాధక్ లుగా గుర్తించడం జరిగిందన్నారు, పార్టీ సభ్యత్వం పొందే వారిని ఉద్యమి లుగా పిలువబడుతుందన్నారు, మండలంలో గ్రామ గ్రామాల్లో పార్టీ సాదిక్ ఉన్నారని వారి ద్వారా పార్టీ సభ్యత్వం పొంది జనసేన పార్టీకి కొండంత బలం కలిగిన యువశక్తి సత్తా చాటేలా గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో ఉద్యమిలను తయారు చేసేలా సభ్యత్వాలు చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజక వర్గ మీడియా ఇంచార్జీ గానిగ బాషా, మండల నాయకులు మాలిక్, రామంజి నేయులు, భాస్కర్, ఉత్తేజ్, దూద్ పీరా, అలి బాషా, హనుమంతు, అదామ్ పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమం:సిఎస్

**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్‌లోని మంగళగౌరీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం !

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భారీగా అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 36లోని మెట్రో స్టేషన్ పక్కనే ఉన్న ప్రముఖ వస్త్ర దుకాణం మంగళగౌరి సిల్క్స్ షాపింగ్‌మాల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాపింగ్ మాల్ లోపలి భాగంలో ప్రారంభమైన మంటలు అత్యంత వేగంగా భవనం మొత్తానికి విస్తరించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం, మంటలు మొదట లోపల అంటుకొని ఆ తర్వాత భవనం వెలుపల ఉన్న డెకరేషన్ సెట్టింగ్‌లతోపాటు మొత్తం భవనాన్ని చుట్టుముట్టాయి. వస్త్ర దుకాణం కావడంతో లోపల ఉన్న భారీ వస్త్ర నిల్వలు మంటలు త్వరగా వ్యాప్తించడానికి కారణమైనట్టు తెలుస్తోంది. దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేయడంతో మెట్రోస్టేషన్ మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహనాదారులు తీవ్ర ఉబ్బందులకు గురయ్యారు.సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ ఇంజన్లతో సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ ప్రమాదం మరింత తీవ్రతరం కాకుండా ఉండేందుకు, మంటలు పక్కనే ఉన్న ఇతర వాణిజ్య భవనాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. భవనం వెలుపలి నుంచి, లోపలి నుంచి నీటిని చిమ్మి మంటలు తీవ్రత తగ్గించారు. ప్రమాదం జరిగిన సమయంలో షాపింగ్‌లో మాల్‌లో సిబ్బంది, వినియోగదారులు ఉన్నట్టు సమాచారం. భవనంలో చిక్కుకున్న సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రత్యేక బృందాలు అతికష్టమ్మీద లోపలికి వెళ్లి వారిని రక్షించారు.

**కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది!**

ఈ భారీ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఇంకా ఏదైనా కారణం ఉందో పోలీసులు విచారణ మొదలు పెట్టారు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన భవనంలో అగ్ని మాపక రక్షణ వ్యవస్థలు సరిగా ఉన్నాయో లేవో కూడా తనిఖీ చేయనున్నారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయి. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను అధికారులు క్రమబద్ధీకరించారు

## ఇథనైల్ లీక్ కావడమే మరణానికి కారణం

**హైదరాబాద్ :** రాజమహేంద్రవరంలో చోటుచేసుకున్న కల్తీ పాల కలకలంపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందిస్తోంది. పాలను చల్లబరిచే మేషిన్‌లో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే మరణాలకు దారితీసిందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పాలలో యూరియా కలిస్తే కిడ్నీ సమస్య రావడానికి, లివర్ దెబ్బతినడానికి కొంత కాలం పడుతుందని అధికారులు తెలిపారు. మంగళగిరిలోని ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్, ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. కల్తీ పాలు తాగిన ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మరణించగా, ప్రస్తుతం 15 మంది బాధితులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని, ఐదు నెలల చిన్నారితో పాటు ఇద్దరు చిన్నారులు కూడా చికిత్స పొందుతున్నారని వారు తెలిపారు.పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, పాలను చల్లబరిచే యంత్రంలో కూలెంట్‌గా వాడే ఇథలిన్ గ్లైకాల్ లీక్ అయి పాలలో కలవడమే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. పాలలో యూరియా కలిసినట్లు వస్తున్న వార్తలను కమిషనర్ కొట్టిపారేశారు. ఒకవేళ యూరియా కలిస్తే కిడ్నీ సమస్యలు రావడానికి చాలా కాలం పడుతుందని, కానీ ఇథలిన్ గ్లైకాల్ ప్రభావం 3-4 రోజుల్లోనే తీవ్రంగా ఉంటుందని వివరించారు. బాధితుల చికిత్స కోసం చెన్నై, ముంబైల నుండి ప్రత్యేక మందులను తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.బాధితుల ఇళ్ల నుంచి పెరుగు, నెయ్యి, వెనిగర్ వంటి 10 రకాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్, కాకినాడ ల్యాబ్‌లకు పంపారు. వీటి ఫలితాలు బుధవారం నుండి శనివారం మధ్య దశలవారీగా రానున్నాయి. ఈ ఫలితాల ఆధారంగా కల్తీకి సంబంధించి పూర్తి స్పష్టత రానుంది. ఇప్పటికే 110 కుటుంబాలకు చెందిన 315 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా, క్రియాటినిన్ స్థాయి ఎక్కువగా ఉన్న ముగ్గురిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.

**పాల విక్రయ, నిల్వ కేంద్రాల్లో తనిఖీలు**

ముందస్తు జాగ్రత్తగా ప్రభావిత ప్రాంతాల్లో డాక్టర్లను అందుబాటులో ఉంచారు. మరో నెల రోజుల పాటు ఇలాగే కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసు విచారణ ముమ్మరంగా సాగుతోంది. బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా పాల విక్రయ, నిల్వ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి, లైసెన్సులు లేని వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఐపీఎం డైరెక్టర్ నీలకంఠారెడ్డి హెచ్చరించారు.

# పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం





శంషాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** పేద ప్రజల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇండ్ల" పథకంలో భాగంగా శంషాబాద్ మండలంలోని మదనపల్లి కొత్త తండా,శంకరాపూర్ గ్రామాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న గృహాలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని వారికి ఇంటి తాళాలను అందజేశారు. నిరుపేదలకు సొంత గూడు కల్పించాలనే ఉన్నత ఆశయంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని,అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం కావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.రాజకీయాలకు అతీతంగా,నిజమైన పేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.సొంత ఇల్లు లభించడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు,గ్రామ సర్పంచులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో అనుమానాస్పదంగా నడుస్తున్న పారామెడికల్, నర్సింగ్ విద్యాసంస్థలపై విద్యార్థి జన సమితి ఫిర్యాదు






**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఒకే భవనంలో సూర్య తేజ పారామెడికల్ లక్ష్మినర్సింగ్ స్కూల్ (జి.ఎన్.ఎం స్టాఫ్ నర్స్)పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా పారామెడికల్,నర్సింగ్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి జన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి (డిఎంహెచ్ఓ)కు ఫిర్యాదు చేశారు."ఒకే భవనంలో రెండు వేర్వేరు విద్యాసంస్థలు ఎలా నడుస్తున్నాయి.?వీటికి నిజంగా చట్టబద్ధమైన గుర్తింపులు ఉన్నాయా.? విద్యార్థులకు అవసరమైన శిక్షణ,క్లినికల్ ప్రాక్టీస్ అందుతున్నాయా?"అనే కీలక ప్రశ్నలను ప్రవీణ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్, తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ప్రధాన రహదారిపై ఉన్న ఒకే భవనంలో రెండు వేర్వేరు పేర్లతో పారామెడికల్,నర్సింగ్ కోర్సులు నిర్వహించడం ప్రభుత్వ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు.ఇటువంటి విద్యాసంస్థలకు ప్రత్యేక గుర్తింపు అనుమతులు,తగిన మౌలిక వసతులు,అర్హత కలిగిన బోధనా సిబ్బంది, ప్రయోగశాలలు,క్లినికల్ అనుబంధాలు వంటి నిబంధనలు తప్పనిసరి అయినప్పటికీ, వీటన్నింటిపైనా తీవ్ర అనుమానాలు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్లో నిరుపేద,అవగాహన లేని విద్యార్థులు మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సరైన శిక్షణ లేకుండా వైద్యనర్సింగ్ రంగాల్లో చేరే వ్యక్తులు భవిష్యత్తులో ప్రజారోగ్యానికి ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే సమగ్ర లోతైన తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా అక్రమాలు బయటపడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే విద్యాసంస్థలను సీజ్ చేసి గుర్తింపును రద్దు చేయాలని డిఎంహెచ్ఓను కోరామని తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో,ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు,నియంత్రణ మండళుఅవసరమైతే న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లడానికైనా వెనుకాడబోమని ప్రవీణ్ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్,రవాణా,జాతీయ రహదారులు,రోడ్లు భవనాలు,ఆర్.టి.సి.,విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని,ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు,తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని,జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్,లైటింగ్,జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.రోడ్లపై అదుపు తప్పిన,ఓవర్ లోడెడ్ వాహనాలు,పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని,ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గోదావరి పుష్కరాల నేపథ్యంలో ప్రమాదాల నివారణల భాగంగా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్,ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు,హెచ్చరిక బోర్డులు,జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని,ప్రతి మండల,గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని,వారి వివరాలు,పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు.రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు.అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం,డ్రంక్ అండ్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.పి.మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెమీస్‌లో సఫారీలు.. వెస్టిండీస్‌పై భారీ విజయం.. మార్క్మ్ కెప్టెన్ ఇన్నింగ్స్



**అహ్మదాబాద్:** పొట్టి ప్రపంచకప్‌లో టైటిలే లక్ష్యంగా ఆడుతున్న దక్షిణాఫ్రికా అపజయమన్నదే లేకుండా సాగుతున్నది. గ్రూప్-1లో భాగంగా అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఆ జట్టు.. 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. విండీస్ నిర్దేశించిన 177 పరుగుల ఛేదనలో దక్షిణాఫ్రికా సారథి ఎయిడెన్ మార్క్మ్ (46 బంతుల్లో 82 నాటౌట్, 7 ఫోర్లు, 4 సిక్సులు) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు తోడు క్వింటన్ డికాక్ (24 బంతుల్లో 47, 4 ఫోర్లు, 4 సిక్సులు), రియాన్ రికెల్టన్ (28 బంతుల్లో 45, 4 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపులతో 16.1 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఊదేసింది. మొదట బ్యాటింగ్ చేసిన కరీబియన్ జట్టు.. లుంగి ఎంగిడి (3/30), రబాడా (2/22), బాష్ (2/31) ధాటికి 83 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయినా లోయరార్డర్‌లో రొమారియా షెఫర్డ్ (37 బంతుల్లో 52 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సులు), జేసన్ హోల్డర్ (31 బంతుల్లో 49, 4 ఫోర్లు, 3 సిక్సులు) ఆదుకోవడంతో 176/8 రన్స్ చేసింది. మార్క్మ్‌క్రు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' లభించింది.

### ఓపెనర్ల దంచుడు

బౌండరీతో ఛేదనను ప్రారంభించిన సఫారీల విజయం పవర్ ప్లేలోనే దాదాపుగా ఖాయమైంది. మార్క్మ్ తొలి బంతి నుంచే దంచుడు మంత్రాన్ని జపించగా క్రీజులో కుదురుకున్నాక డికాక్ కూడా అదే బాటలో నడిచాడు. జోసెఫ్ 6వ ఓవర్లో అతడు.. 6, 4, 6తో అలరించాడు. మోటీ ఓవర్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. ఛేజ్ 8వ ఓవర్లో సిక్స్, ఫోర్ కొట్టిన అతడు.. చివరి బంతికి హోల్డర్ చేతికి చిక్కడంతో 95 పరుగుల వద్ద సఫారీలు తొలి వికెట్ కోల్పోయారు. మోటీ ఓవర్లో సింగిల్‌తో 27 బంతుల్లోనే మార్క్మ్ ఈ టోర్నీలో మూడో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఛేజ్ ఓవర్లో మార్క్మ్ రెండు, రికెల్టన్ ఒక సిక్స్ బాదడంతో లక్ష్యానికి చేరువైన ఆ జట్టు.. హోల్డర్ 17వ ఓవర్లో బౌండరీతో ఛేదనను విజయవంతంగా పూర్తిచేసింది.

### లోయరార్డర్ ఆదుకోవడంతో..

ఎంగిడి, రబాడా ధాటికి విండీస్ టాపార్డర్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. హోప్ (16), కింగ్ (21), హెట్‌మెయర్ (2), పావెల్ (9), ఛేజ్ (2), రూథర్‌ఫర్డ్ (12) దారుణంగా నిరాశపరిచారు. 10.2 ఓవర్లలో 83 రన్స్‌కే 7 వికెట్లు కోల్పోయిన వెస్టిండీస్.. పోరాడగలిగే స్కోరు చేసిందంటే అది హోల్డర్, షెఫర్డ్ చలవే. ఈ ఇద్దరూ సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి 8వ వికెట్‌కు 57 బంతుల్లోనే 89 రన్స్ జోడించారు.

### సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 20 ఓవర్లకు 176/8 (షెఫర్డ్ 52ని, హోల్డర్ 49, ఎంగిడి 3/30, బాష్ 2/31);
దక్షిణాఫ్రికా: 16.1 ఓవర్లకు 177/1 (మార్క్మ్ 82ని, డికాక్ 47, ఛేజ్ 1/46)

## మారని ట్రంప్ తీరు.. సోలార్ ప్యానెల్స్‌పై 126 శాతం టారిఫ్



ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని గురించి ఇరుదేశాలు అధికారిక ప్రకటన కూడా చేశాయి. అయితే, భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు మాత్రం మారడంలేదు.తాజాగా మరోసారి భారీ టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భారత్ నుంచి అమెరికాకు వెళ్లే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం దిగుమతి సుంకాల్ని విధిస్తున్నట్లు వెల్లడించారు. ఫారెన్ సబ్సిడీల ఆధారంగా ఈ స్థాయి రేటు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయంలో భారత్ సోలార్ తయారీ రంగంలో అన్యాయమైన పద్ధతిలో సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అమెరికా స్థానిక తయారీదారులు నష్టపోతున్నారని అమెరికా వాణిజ్య విభాగం చెబుతోంది. సులభంగా చెప్పాలంటే, భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్యానెల్స్ ధరలు, అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని అర్థం. అందుకే అమెరికా భారత సోలార్ ప్యానెల్స్‌పై భారీ టారిఫ్ విధించింది. మనదేశంతో పాటు మరో రెండు దేశాలపైనా ట్రంప్ టారిఫ్ విధించారు. ఇండోనేసియా సోలార్ ఉత్పత్తులపై 143 శాతం, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తుల్ని ఎగుమతి చేసే మన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడింది. దీనివల్ల బుధవారం స్టాక్ మార్కెట్లలో సోలార్ స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ముఖ్యంగా వారీ ఎనర్జీస్ 11 శాతం, ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్, విక్రమ్ సోలార్ లిమిటెడ్ ఒక్కోటి 6 శాతం, సోలెక్స్ ఎనర్జీ లిమిటెడ్ 8 శాతం, వెబ్‌సోల్ ఎనర్జీ సిస్టమ్ లిమిటెడ్ 7 శాతం మేర క్షీణించాయి.

## కుమ్మెర ఘటనపై తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం తీవ్ర ఆగ్రహం.

### ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి

**జయశంకర్ భూపాలపల్లి :** కుమ్మెర మల్లన్న జాతరలో 2 నెలల పసి పాపను కాలుతో తొక్కి చంపిన ఘటనపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్యాల స్వామి మాట్లాడుతూ...కులం పేరుతో కులాహంకరం. కులం అంటే ఏంటో తెలియని వయసు దేవుడంటే ఎవరో తెలియని పసి మనసు గుడిలోకి అడుగుపెట్టింది అని ఆ తల్లికి ఆమె చేతిలో ఉన్న 2నెలల పాపకు ఈ అగ్రవర్ణ రెడ్ల కులస్తుల సమాజం చేసిన అన్యాయం ఇది అంతే కాకుండా ఈ వ్యవస్తులు ఎవరికోసం పని చేస్తున్నాయి అని మండ్డిపడ్డారు ఆ పాప చావుకు కారణం ముమ్మాటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వ హత్యగా ఎరుకల సంఘం తరుపున తీవ్రంగా కండ్డిస్తున్నాం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ పాప చావుకు కారణమైన వారిని వెంటనే ఉరి తియ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం లేకుంటే పెద్ద ఎత్తున్న ఉద్యమిస్తాం.

# బ్రేక్ ఫాస్ట్ మానేస్తున్నారా?



ఆధునిక జీవనశైలిలో చాలా మంది సమయం లేకనో లేదా బరువు తగ్గాలనే ఉద్దేశంతోనో చేసే మొదటి పని అల్పాహారాన్ని స్కిప్ చేయడం. కానీ, ఈ అలవాటు ఆరోగ్యానికి మేలు చేయడం కంటే ఎక్కువ కీడు చేస్తుందని నిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నారు. అల్పాహారం మానేయడం వల్ల శరీరంలో జరిగే మార్పులు, అది పొట్ట దగ్గర కొవ్వు పెరగడానికి ఎలా కారణమవుతుందో తెలుసుకుందాం.. ఉదయాన్నే లేవగానే ఆఫీస్ పనుల కంగారులోనో లేదా డైటింగ్ పేరుతోనో మీరు అల్పాహారాన్ని పక్కన పెడుతున్నారా? అయితే మీరు తెలియకుండానే ఒక పెద్ద ఆరోగ్య సమస్యను కొనితెచ్చుకుంటున్నారు. బరువు తగ్గాలని అల్పాహారం మానేస్తే, అది రివర్స్ అయి మీ పొట్ట చుట్టూ కొవ్వు పెరగడానికి కారణం అవుతుందని ప్రముఖ పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో ఒక నిపుణురాలు వెల్లడించిన గణాంకాలు ఇప్పుడు అందరినీ భయాందోళనకు గురి చేస్తున్నాయి. ప్రముఖ న్యూట్రిషనిస్ట్ పూజా మఖిజా ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ అల్పాహారం మానేసే వారిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఎవరైతే క్రమం తప్పకుండా బ్రేక్ ఫాస్ట్ స్కిప్ చేస్తారో, అటువంటి వారిలో పొట్ట దగ్గర కొవ్వు పెరిగే అవకాశం 31 శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, అల్పాహారం తినని వారు సాధారణ వ్యక్తుల కంటే 48 శాతం ఎక్కువగా ఓవర్ వెయిట్ అయ్యే ప్రమాదం ఉంది. మరీ ముఖ్యంగా, వీరిలో స్థూలకాయం బారిన పడే అవకాశం 44 శాతం ఎక్కువగా ఉంటుందని ఆమె గణాంకాలతో వివరించారు. అల్పాహారం తీసుకోకపోవడం వల్ల శరీరానికి అందాల్సిన శక్తి అందదు. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గి, మెదడు వెంటనే శక్తిని ఇచ్చే తీపి పదార్థాలను కోరుకుంటుంది. ఫలితంగా అల్పాహారం మానేసిన వారు లంచ్ సమయంలో లేదా సాయంత్రం వేళల్లో జంక్ ఫుడ్, స్వీట్లు ఎక్కువగా తీసుకుంటారు. ఇదే క్రమంగా శరీర బరువు పెరగడానికి, పొట్ట దగ్గర అదనపు కొవ్వు చేరడానికి దారితీస్తుందని పూజా మఖిజా పేర్కొన్నారు. ఈ అంశంపై థానేలోని కిమ్స్ హాస్పిటల్స్ డయాబెటాలజీ విభాగం హెడ్ డాక్టర్ విజయ్ నెగలూర్ స్పందిస్తూ కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. అల్పాహారం మానేయడం వల్ల పొట్ట దగ్గర కొవ్వు పెరుగుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్న మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే, అల్పాహారం మానేయడమే నేరుగా దీనికి కారణం కాకపోవచ్చని, కానీ ఇది జీవక్రియపై ప్రభావం చూపిస్తుందని ఆయన వివరించారు. అల్పాహారం మానేసే వారి జీవనశైలిలో ఉండే ఇతర అస్తవ్యస్త అలవాట్లు కూడా స్థూలకాయానికి తోడవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆరోగ్యకరమైన ఉదయం కోసం సమతుల్యమైన అల్పాహారం తీసుకోవడం ఎంతో అవసరం. కేవలం బరువు తగ్గడం కోసం బ్రేక్ ఫాస్ట్ స్కిప్ చేయడం వల్ల ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ. కాబట్టి రేపటి నుండి మీ డైట్ లో పోషకాలు నిండిన అల్పాహారాన్ని చేర్చుకోండి.

# నిద్ర లేకపోతే బాడీ షెడ్డుకే!




నేటి వేగవంతమైన జీవితంలో, చాలా మందికి తగినంత నిద్ర ఉండటం లేదు.. దీర్ఘకాలిక నిద్ర లేమి అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.. కాబట్టి, దీనిని ఒక చిన్న సమస్యగా విస్మరించడం సరైనది కాదని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు. నేటి వేగవంతమైన జీవితంలో.. చాలా మంది నిద్రలేమిని ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట మొబైల్ ఫోన్ వాడకం, నిరంతరం స్క్రీన్ సమయం, ఒత్తిడి, రోజువారీ దినచర్యలు సరిగా లేకపోవడం, ఆలస్యంగా భోజనం చేయడం, షిఫ్ట్ పని, మానసిక ఒత్తిడి ఇవన్నీ నిద్రను ప్రభావితం చేస్తాయి. కొంతమంది పనిభారం కారణంగా సమయానికి నిద్రించడానికి ఇబ్బంది పడుతుండగా.. మరికొందరు ఆందోళన, అతిగా ఆలోచించడం వల్ల నిద్రపోవడానికి ఇబ్బంది పడుతున్నారు. అధిక కెఫిన్ వినియోగం, రాత్రిపూట టీవీ చూడటం, నిర్ణీత సమయంలో నిద్రపోకపోవడం కూడా ప్రధాన కారణాలని.. వైద్య నిపుణులు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో, నిద్ర లేకపోవడం క్రమంగా ఒక అలవాటుగా మారుతుంది.. ఇది శరీరం సహజ నిద్ర సమతుల్యతను దెబ్బతీస్తుంది. శరీరానికి విశ్రాంతి ఇవ్వడానికి, మనస్సును రిఫ్రెష్ చేయడానికి, కణాలను రిపేర్ చేయడానికి తగినంత.. మంచి నిద్ర అవసరమని భావిస్తారు. తగినంత నిద్ర లేనప్పుడు, శరీరం, మనస్సు రెండూ ప్రభావితమవుతాయి. ఇది అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్, ఊూఆ డాక్టర్ ఒ.ఊ. ఘోటేకర్ వివరిస్తూ.. దీర్ఘకాలిక నిద్ర లేమి అనేక తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కూడా ఏర్పడుతుంది.. ఇది ఊబకాయానికి దారితీస్తుంది. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కూడా ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి నిరాశ, ఆందోళన ? జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, నిద్రను నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి హానికరం. నిద్ర లేమి లక్షణాలు క్రమంగా కనిపిస్తాయి. సాధారణ సంకేతాలలో రోజంతా అలసట, చిరాకు, తలనొప్పి, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బంది, ఏకాగ్రత లేకపోవడం వంటివి ఉంటాయి. తరచుగా ఆవలించడం, కళ్ళు బరువెక్కడం కూడా లక్షణాలు కావచ్చు. కొంతమందికి జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బంది కూడా ఉంటుంది. దీర్ఘకాలిక నిద్ర లేమి ఒత్తిడి ? మానసిక స్థితిలో మార్పులను పెంచుతుంది. తగినంత నిద్ర పొందడానికి, ప్రతిరోజూ ఒకే సమయంలో పడుకోవడం, మేల్కొవడం అలవాటు చేసుకోండి. పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, టీవీ చూడటం మానుకోండి. తేలికపాటి భోజనం తినండి.. కెఫిన్ తీసుకోవడం పరిమితం చేయండి. మీ నిద్ర వాతావరణాన్ని నిశ్శబ్దంగా, సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.. కానీ పడుకునే ముందు కఠినమైన వ్యాయామాన్ని నివారించండి. ఒత్తిడిని తగ్గించడానికి ధ్యానం లేదా యోగా ప్రయత్నించండి.

# తమలపాకులు.. వంద రోగాలు పరార్



ప్రస్తుతం జీవనశైలిలో ఆహారాన్ని టైంకి తినడమే మానేశారు. దీని వలన రక రకాల సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి వాటికీ మెడిసిన్స్ వాడటం కన్నా నేచురల్ గానే తగ్గించుకోవచ్చు. వాటిలో ఈ ఆకులు బాగా పని చేస్తాయి. మీరు కూడా వీటిని తిని మీ అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేయండి. ప్రస్తుతం రోజుల్లో అందరూ ఎవరు పనుల్లో వారు చాలా బిజీగా ఉన్నారు. కొందరికి పని ఒత్తిడి వలన ఫుడ్ సరిగా తినరు. దీని వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. వాటిలో అందరూ ఎదుర్కొంటున్న సమస్య జీర్ణక్రియ పనితీరు మందగించడం. పనిలో పడి ఇంట్లో చేసుకుని తినే సమయం లేక బయట లభించే ఫాస్ట్ ఫుడ్స్ , ఆయిల్ ఫుడ్స్, మొబైల్ ఎక్కువగా వాడటం ఇలాంటి అలవాట్ల వలన జీర్ణవ్యవస్థ పాడయ్యే అవకాశం ఉంది. ఇవి మాత్రమే కాకుండా గ్యాస్, కడుపు నొప్పి, నిద్ర లేమి వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా కామన్ అయిపోయింది. బయట ఫుడ్స్ తినడం వలన కొందరికి విపరీతమైన కడుపునొప్పి వస్తుంది. ఇది ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తోంది. తిన్న ఫుడ్స్ జీర్ణం కాకపోతే శరీరానికి తగిన పోషకాలు సరిగా అందకుండా పోతాయి. దాని వలన ఇతర సమస్యలు కూడా వస్తాయి. ఇంకా నీరసం, వాంతులు వంటి సమస్యలు కూడా వస్తాయి. దీని కోసం మీరు హాస్పిటల్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. మన ఇంటి దగ్గర దొరికే తమలపాకును తింటే చాలు. ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు. తమలపాకు జ్యూస్ రూపంలో కానీ నమలడం వలన కానీ జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. నిజం చెప్పాలంటే ఇది మంచి మెడిసిన్. తమలపాకును నోటిలోవేసుకున్నప్పుడు లాలాజలం వస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయం చేస్తుంది. ఇప్పటికి ఊర్లలో ఈ ఆకులు కనిపిస్తే చాలు నోట్లో వేసుకుని నములుతూనే ఉంటారు.ఎందుకంటే, దీనిలో సహజ సుగంధ ద్రవ్యాలు అధికంగా ఉంటాయి. ఇవి ఎంతటి నొప్పిని అయినా ఇట్టే తగ్గిస్తాయి. ఇంకా ఇవి వాత సమస్యలకు కూడా చెక్ పెడుతుంది. కాబట్టి, వీటిని ఇప్పటి నుంచి తినడం అలవాటు చేసుకోండి. మొదట్లో చేదుగా ఉన్నా తినగా తినగా మంచి టేస్ట్ వస్తుంది.



# చెడు కొలెస్ట్రాల్ తగ్గించే అలవాట్లు

మీ రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయా? ఆరోగ్యకరమైన గుండెకు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ముఖ్యం. సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, బరువు నియంత్రణ, ఒత్తిడి లేని జీవనం కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శాఖాహారం, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, కొన్ని హెర్బల్ టీలు, వెల్లుల్లి వంటివి మేలు చేస్తాయి. మీ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోండి. కొలెస్ట్రాల్ అంటే ఏమిటి? కొలెస్ట్రాల్ అనేది మీ రక్తంలో కనిపించే మైనపు, కొవ్వు లాంటి పదార్థం. ఆరోగ్యకరమైన కణాలను నిర్మించడానికి మీ శరీరానికి కొంత కొలెస్ట్రాల్ అవసరం. కానీ అధిక స్థాయిలు మీ ధమనులలో ఫలకాలు ఏర్పడటానికి దారితీస్తాయి. హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. మొత్తం గుండె ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడం చాలా అవసరం. సాధారణంగా చెడు కొలెస్ట్రాల్ అని పిలువబడే తక్కువ-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ (ఒఆఒ) ఎక్కువైతే, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. అయితే అధిక-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ (ఊఆఒ) లేదా మంచి కొలెస్ట్రాల్ మీ గుండెను రక్షించడంలో సహాయపడతాయి. శాఖాహారం: మొక్కల ఆధారిత ఆహారాల్లో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్ (మంచి కొవ్వు), ఫైబర్, ప్లాంట్ ప్రోటీన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడతాయి. అందుకే మాంసం బదులు శాఖాహారం తినడానికి ప్రాధాన్యత ఇవ్వండి. తాజా పండ్లు, కూరగాయలు, గింజలు, ధాన్యాలు తీసుకోండి. అలాగే పీనట్ బటర్, ఆల్మండ్ బటర్ మేలు చేస్తాయి. నూనెల్లో ఆలివ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, పల్లీ నూనె, మొక్కజొన్న నూనె మంచివి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం: సాల్యుబుల్ ఫైబర్ ఎక్కువగా గల ఆహారాలు తినడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అందుకే మీ డైట్‌లో ఓట్స్, బీన్స్, పప్పులు, బఠానీలు, శనగలు, యాపిల్, నారింజ, చియా సీడ్స్, అవిసె గింజలతో పాటు బ్రోకలీ, క్యారెట్, క్యాబేజీ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. బరువు అదుపులో ఉండాలి: మీరు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నట్లయితే మీ బాడీలో చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అందుకే బరువు తగ్గేందుకు ప్రయత్నించండి. కనీసం 5 శాతం బరువు తగ్గినా కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యాయామం: చెడు కొలెస్ట్రాల్ తగ్గడం కోసం రోజూ వ్యాయామం చేయడం మంచిది. ముఖ్యంగా బ్రిస్క్ వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్కిప్పింగ్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటివి మేలు చేస్తాయి. ఇవి బరువు కూడా అదుపులో ఉంచుతాయి.

ఒమెగా-3 ఫుడ్స్?: ట్రైగ్లిజరాయిడ్స్ లెవెల్స్ తగ్గించడంలో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ సహాయపడతాయి. అలాగే గుండె, మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఒమెగా-3 కోసం చేపలు, గింజలు, విత్తనాలు, వెజిటేబుల్ ఆయిల్ వంటివి తీసుకోవడం మంచిది.ఒత్తిడి వద్దు: ఒత్తిడి వల్ల బాడీలో కార్టిసాల్ హార్మోన్ లెవెల్స్ పెరిగి ట్రైగ్లిజరాయిడ్ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అందుకే ఒత్తిడి లేకుండా చూసుకోండి. దీనికోసం రోజూ ధ్యానం, ప్రాణాయామం చేయండి. అందరితో సరదాగా గడపండి. మ్యూజిక్ వినండి. మీకు నచ్చిన పని చేయండి.హెర్బల్ టీ: కొన్ని హెర్బల్ టీలు చెడు కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా గ్రీన్ టీ, చమోమిలే టీ, హైబిస్కస్ టీ, పసుపు టీ వంటివి మేలు చేస్తాయి. ఇవి బరువు కూడా అదుపులో ఉంచుతాయి.ఆల్కహాల్, స్మోకింగ్: ఆల్కహాల్ తాగడం, స్మోకింగ్ చేయడం వల్ల బాడీలో చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ భారీగా పెరుగుతాయి. అందుకే ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండండి. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోండి. ఇవి మేలు: చెడు కొలెస్ట్రాల్ తగ్గాలంటే కొన్ని పదార్థాలు చాలా బాగా సహాయపడతాయి. ముఖ్యంగా చియా సీడ్స్, అవిసె గింజలు, సోయా, వెల్లుల్లి వంటివి చెడు కొలెస్ట్రాల్ తొందరగా కరిగిస్తాయి. అందుకే మీ డైట్‌లో వీటిని ఎక్కువగా తీసుకోండి.

# మూసీ గోస..

**బీజేపీ భరోసాతో పేదలకు అండగా బీజేపీ**
**ప్రభుత్వ తీరును బీజేపీ తరఫున ఎండగడుతాం..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**









**రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మూసీ గోస...బీజేపీ భరోసా ఇండ్లు కోల్పోతున్న బాధితులకు బాసటగా బీజేపీ తలపెట్టిన పరామర్శ యాత్రకు విచ్చేసిన ఎన్.రాంచందర్ రావు,చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,ఎమ్మెల్సీ కొమురయ్య,బొక్క నరసింహారెడ్డి,జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్,పార్టీముఖ్య నాయకులతో కలిసి మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులను కలిసి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ పేరుతో చేపట్టిన రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు.మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చాలా అరాచకం చేస్తుందన్నారు.ఎట్టి పరిస్థితుల్లో బాధితుల కుటుంబాలకు అన్యాయం జరగకుండా వారికి బీజేపీ పార్టీ చట్టపరంగా అన్ని విధాలుగా అండగా ఉంటుందని,మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులకు భరోసా ఇచ్చారు.సుమారు450 ఫ్లాట్లు కలిగిన అపార్ట్మెంట్ అదేవిధంగా బండ్లగూడ జాగీర్ విగ్నేశ్వర కాలనీ,కేకే కాలనీ సుమారు100 కుటుంబవాసులు రోడ్డుపై పడడం దురదృష్టకర మని అన్నారు.వెంటనే ఈ పనులను వెనక్కి తీసుకోవాలని తీవ్రంగా ఖండించారు. ప్రజల కొరకు ఎంత దూరమైన వెళ్లి ప్రజలకు నష్టం కలగకుండా పోరాడుతామని తెలిపారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్స్ నివాసితుల దయనీయ స్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోందన్నారు.దేశ సేవ చేసిన మాజీ సైనికులు,రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు తమ జీవితకాల సంపాదనను ధారబోసి ఇక్కడ ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. చట్టబద్ధంగా అన్ని అనుమతులు ఉన్నా,రాత్రికి రాత్రే నిబంధనలు మారుస్తూ వారిని అక్రమదారులుగా చిత్రించడం అత్యంత దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. ముందస్తు లేకుండానే బఫర్ జోన్‌ను 12 మీటర్ల నుండి 50మీటర్లకు పెంచి, వారిని రోడ్డున పడేయాలని చూడటం నిరంకుశత్వమన్నారు. వ్యవస్థపై నమ్మకంతో పన్నులు చెల్లిస్తూ జీవిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రభుత్వ అనాలోచిత వైఖరికి నిదర్శనమని,కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి,పూర్తి మద్దతు బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.ఈ ప్రక్రియను వెనక్కి తీసుకునే వరకు వెనక్కితగ్గే ప్రసక్తి లేదని తీవ్రంగా ఖండిస్తూ అపార్ట్మెంట్ వాసులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ లీడర్లు నియోజకవర్గంలో ముఖ్యనాయకులు కార్యకర్తలు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మద్యం జల్సాలకు దొంగతనాలపై మోజు..దొంగ అరెస్టు




**మందమర్రి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలో వరుసగా జరుగుతున్న దొంగతనాల కేసును పసిగట్టిన పోలీసులకు గురువారం పెద్ద సఫలం దక్కింది.మద్యం బానిసై, జల్సాల కోసం పక్కా ప్లాన్‌తో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై జి.నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిందితుడు జాడి అభిరామ్ (21)వద్ద నుండి14.4గ్రాముల బంగారం, 14తులాల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం యాపల్‌కు చెందిన అభిరామ్ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అయితే మద్యపానం, విలాసవంతమైన జీవితం గడపాలనే కోరిక అతడిని దొంగతనాల దారికి నెట్టిందని పోలీసులు తెలిపారు. ఈనేపథ్యంలో గత జనవరి 30న తన ఇంటి పక్కనే ఉన్న సెగ్గం మధు ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని గమనించి గోడ దూకి లోపలికి ప్రవేశించిన అభిరామ్, బీరువాలో ఉన్న 12.5 గ్రాముల బంగారం, నగదును దోచుకున్నాడు.ఇదే ఉత్సాహంతో అదే రోజు పక్కనే ఉన్న దుర్గం నాగలక్ష్మి ఇంట్లోకి ప్రవేశించి మరో 8 గ్రాముల బంగారం,నగదు చోరీ చేశాడు.దొంగిలించిన నగదులో రూ.25,000తో నేరుగా గోవాకు వెళ్లిన అభిరామ్ అక్కడ విచ్చలవిడిగా జల్సాలు చేసినట్లు విచారణలో వెలుగు చూసింది.గోవాలో డబ్బులు పూర్తవడంతో మిగిలిన బంగారాన్ని అమ్మి మళ్లీ జల్సాలు చేయాలని భావించిన అభిరామ్ తిరిగి మందమర్రి చేరుకున్నాడు.ఈ సమాచారం ముందుగానే తెలుసుకున్న పోలీసులు గురువారం సిఈఆర్ క్లబ్ వద్ద నిఘా ఏర్పాటు చేశారు.అక్కడికి బంగారం అమ్మేందుకు వచ్చిన అభిరామ్‌ను ఎస్సై జి. నరేష్ బృందంతో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మొత్తం వివరం బయటపడింది. నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న బంగారం,వెండి,ఇతర వస్తువుల మొత్తం విలువ లక్ష రూపాయలకు పైగానే ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్ వెల్లడించారు.మందమర్రి శాంతి భద్రతల కోసం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు అనివార్యమని ఎస్సై హెచ్చరించారు

# జెడ్పీహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** జెడ్పీహెచ్ ఎస్ శివరాంపల్లి పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ పరీక్షలో 9మంది విద్యార్థులు అర్హత సాధించి జిల్లాలోనే మూడవ స్థానంలో మండలంలో మొదటి స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనునాయక్ ఈ పరీక్షకు విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన అమర్ ను సన్మానించి,అందుకు సహకరించిన ఉపాధ్యాయులు సంధ్య,సులక్షణ జంగయ్యలను అభినందించారు.వచ్చే సంవత్సరం పాఠశాల నుంచి ఇంకా ఎక్కువమంది విద్యార్థులు అర్హత సాధించి శివరాంపల్లి పాఠశాలను మొదటి స్థానంలో నిలవాలని అభిలాషించారు. నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ ఇది 8వ తరగతి చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ పరీక్ష అని తెలిపారు.ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు సంవత్సరానికి రూ.12వేల చొప్పున ఆర్థిక సహాయం లభిస్తుందన్నారు.8వ తరగతి తర్వాత చదువు మధ్యలో ఆపేసే విద్యార్థులను ప్రోత్సహించి,వారి ఉన్నత చదువులకు సహాయపడటం దీని లక్ష్యమన్నారు. ప్రభుత్వ,ప్రభుత్వ సహాయక పాఠశాలల్లో 7వ తరగతిలో కనీసం 55% (ఎస్సీ/ఎస్టీలకు 5శాతం సడలింపు) మార్కులతో ఉత్తీర్ణులై,8వ తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు.ఆదాయ పరిమితి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3.50లక్షల కన్నా తక్కువ ఉన్న వారు దీనికి అర్హులని,మెంటల్ ఎబిలిటీ టెస్ట్,స్కాలస్టిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్,ఆన్‌లైన్‌లో నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు..



**మందమర్రి,ఫిబ్రవరి26(సూర్యరేఖ)** సింగరేణి ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించి క్వార్టర్లను కేటాయించడం జరిగిందని సింగరేణి ఏరియా ఏరియా డివైపిఎం ఆసిఫ్ తెలిపారు. గురువారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్ లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి,శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 101క్వార్టర్ లను ప్రకటించగా,వీటికి 101మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి,సీనియార్టీ ప్రకారం17మంది ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం.కార్తీక్,సివిల్ ఈఈ రాజు,మేనేజ్మెంట్ ట్రైనీ ఐఈడి శ్యామ్,పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు,సిబ్బంది,ఎస్ అండ్ పిసి సిబ్బంది,ఉద్యోగులు పాల్గొన్నారు.

## టీసీఎస్ ఏఐకి భయపడదు





దేశీయ ఐటీ సేవల దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కృత్రిమ మేధస్సు (ఏఐ)కి భయపడదని కంపెనీ సీఈఓ కె కృతివాసన్ అన్నారు. కంపెనీ వార్షిక సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఏఐ కారణంగా టీసీఎస్ ప్రస్తుత ఆదాయంలో కొంత తగ్గినప్పటికీ ఏఐ టూల్స్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఐ కారణంగా జరిగే మార్పుల కోసం సిద్ధంగా ఉన్నామని, కంపెనీ విధానాల్లోనూ మార్పు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టులలో ఏఐని ఉపయోగించమని ఉద్యోగులకు చెబుతున్నాం, దీనివల్ల కంపెనీకి స్వల్పకాలంలో ఆదాయం తగ్గినా సరే ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కంపెనీలో మొత్తం 6 లక్షలకు పైగా ఉద్యోగులు ఉన్నారు. వారంతా ఏఐ స్కిల్స్ కలిగి ఉండాలని ఆశిస్తున్నాం. యువ ఉద్యోగులతో పోలిస్తే, సీనియర్లు ఏఐని అలవర్చుకోవడం వెనుకబడ్డారని గుర్తించాం. కొత్త టెక్నాలజీ విషయంలో ఉద్యోగాలు పోతాయనే చర్చకు భయపడట్లేదు, దీన్ని అధిగమించేందుకు ఉద్యోగులు కూడా కొంత కష్ట పడాలని కోరుకుంటున్నామని వివరించారు. ఏఐని ఉపయోగించడం అంటే ఓపెన్‌ఏఈకి చెందిన చాట్‌జీపీటీ లాంటి ప్లాట్‌ఫామ్‌లకు సాధారణ ప్రాంప్ట్‌లను ఇవ్వడం మాత్రమే కాదు, దాంతో ఉపయోగపడే పరిష్కారాలను సాధించడం కూడా అని ఆయన పేర్కొన్నారు.

## తగ్గిన బంగారం ధరలు

ఇటీవల కాలంలో బంగారం ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఈ ఫిబ్రవరి నెల నుంచి పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గోల్డ్ ప్రియులు ధరలు తగ్గుతాయేమో అని ఎదురుచూశారు. కానీ వారికి నిరాశే మిగిలింది. ఇవాళ(ఫిబ్రవరి 26) హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపిస్తుంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర పై రూ.210 తగ్గి రూ.1,61,680గా ఉంది. ఇక ఆభరణాల తయారీలో వినియోగించే 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర పై రూ.200 పతనమై రూ.1,48,200కు చేరింది. ఇక వెండి (రాతిశ్రీలవతీ) ధరలు నిన్నటి ధరలతో పోల్చితే స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర నేడు(గురువారం) రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది.

## మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ రూ. 3,716 కోట్ల ముంబై ఇల్లు అటాచ్



రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి సంబంధించి మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఆయన నివాసం 'అబోడ్'ను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ముంబైలోని పాల్‌హిల్ ప్రాంతంలో ఉన్న రూ.3,716.83 కోట్ల విలువైన 17 అంతస్తుల నివాసం 'అబోడ్'ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) జప్తు చేసినట్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఈ కేసులో అటాచ్ చేసిన ఆస్తుల మొత్తం విలువ దాదాపు రూ.15,700 కోట్లకు పెరిగింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కంపెనీలు రూ. 40 వేల కోట్లకుపైన బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా జరిగిన జప్తు రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్)తో సంబంధం ఉన్న కేసులో భాగంగా జరిగింది. కాగా, నేడు(ఫిబ్రవరి 26) అనిల్ అంబానీ మరోసారి ఢిల్లీలో ఈడీ విచారణకు హాజరు కానున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసు కింద అనిల్ అంబానీ స్టేట్‌మెంట్ నమోదు చేసేందుకు 2025, ఆగస్టులో ఆయన మొదటిసారిగా ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు.




# విరోష్.. పెళ్లి జోష్..
# అంగరంగ వైభవంగా విజయ్-రష్మిక వివాహం

## 'నా భర్తను పరిచయం చేస్తున్నా' అంటూ రష్మిక భావోద్వేగం

## బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానంటూ విజయ్ ఆనందోత్సాహం






విజయ్ దేవరకొండ, రష్మిక మందన వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. ఉదయ్‌పూర్ వేదికగా గురువారం అంగరంగ వైభవంగా జరిగిన కల్యాణంతో వెండితెర సూపర్‌హిట్ జోడీ.. మూడుముళ్ల బంధంలోకి ప్రవేశించింది. కొడవ, తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం జరిగింది. 'గీతగోవిందం' చిత్రంతో వారిద్దరి ప్రణయ ప్రయాణం మొదలవగా, 'డియర్ కామ్రేడ్' సినిమాతో వారి ప్రేమ హాట్‌టాపిక్‌గా మారింది. ఏడేండ్ల దోబూచులాటకు తెరదించుతూ విజయ్, రష్మిక తమ బంధాన్ని ప్రపంచానికి పరిచయం చేసుకున్నారు. పెండ్లి ఫొటోలను పంచుకుంటూ 'ప్రాణస్నేహితురాలినే నా భార్యగా చేసుకున్నా' అని విజయ్ ట్వీట్ చేయగా.. 'నా భర్త మిస్టర్ విజయ్ దేవరకొండ' అని రష్మిక పోస్టు చేశారు.

'గీత గోవిందం' వారిద్దరి ప్రణయానికి శ్రీకారం చుట్టింది. అష్టపదుల సాక్షిగా చిగురించిన వలపు బంధం దినదిన ప్రవర్ధమానమై సప్తపదుల వైపు నడిపించింది. వెండితెర సూపర్‌హిట్ జోడీ నిజ జీవితంలో మూడుముళ్ల బంధంతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. అగ్ర తారలు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న (విరోష్) వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గురువారం ఉదయం 10:10 గంటలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడుముళ్లు వేశారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుకకు రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ రిసార్ట్స్ వేదికగా నిలిచింది.

రెండు కుటుంబాల సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా పెళ్లి ఘట్టాలను నిర్వహించారు. తొలుత తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిపించారు. సాయంత్రం నాలుగు గంటలకు కర్ణాటక కొడవ సంప్రదాయంలో పెళ్లి తంతుని నిర్వహించారు. వివాహానంతరం కొత్త జంటకు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు.

వివాహానంతరం విజయ్-రష్మిక మందన్న సోషల్‌మీడియాలో పెళ్లి ఫొటోలను పంచుకున్నారు. 'మీకు నా భర్తను పరిచయం చేస్తున్నా.. మిస్టర్ విజయ్ దేవరకొండ' అంటూ రష్మిక మందన్న ఎమోషనల్ పోస్ట్‌ని షేర్ చేసింది. 'విజయ్..నాకు జీవితంలో నిజమైన ప్రేమను పరిచయం చేసిన వ్యక్తి. ప్రశాంతత ఎలా ఉంటుందో నాకు చూపించిన వ్యక్తి. నిర్మొహమాటంగా నేను వ్యక్తం చేసే భావాలకు ఎప్పుడూ అడ్డు చెప్పని వ్యక్తి. పెద్ద కలలు కనాలని, నేను ఏదైనా సాధించగలనని నమ్మకం కలిగించిన వ్యక్తి. స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు ఎంత గొప్పగా ఉంటాయో తెలియజేసిన వ్యక్తి. నేను ఈయన గురించి ఒక పుస్తకం రాయగలను. ఓ మహిళగా నా కలల్ని సాకారం చేసి నన్ను ఈ స్థాయిలో నిలబెట్టావు. నేను నిజంగా అదృష్టవంతురాలిని విజ్జూ. ఇకపై ప్రతీది అందంగా, అర్థవంతంగా ఉంటుంది. ఎందుకంటే నువ్వు నాతో ఉన్నావు' అంటూ రష్మిక మందన్న తన పోస్ట్‌లో పేర్కొన్నది.

బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా చేసుకున్నా : విజయ్

వివాహానంతరం సోషల్‌మీడియా ఖాతాలో పెళ్లి ఫొటోలను షేర్ చేసిన విజయ్ దేవరకొండ తన ప్రేమకథను అభిమానులతో పంచుకున్నారు. తన బెస్ట్‌ఫ్రెండ్‌నే భార్యగా పొందానని చెప్పారు. 'ఓ రోజు ఆమె మిస్ అయినప్పుడు తెలిసింది.. తను పక్కనే ఉంటే బాగుండేదని. ఆమె ఎదురుగా ఉంటే తినే భోజనానికి కూడా ఓ అర్థం ఉంటుందని తెలుసుకున్నా. జిమ్‌లో తను పక్కనుంటే వర్కవుట్స్ తాలూకు కష్టం కూడా సులభంగా అనిపించేది. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనశ్శాంతిని ఇచ్చే ఇల్లు తనే అని నాకు అర్థమైంది' అంటూ విజయ్ దేవరకొండ ఆనందం వ్యక్తం చేశారు.




# కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న వైష్ణవి

'బేబీ' చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది వైష్ణవి చైతన్య. ఫస్ట్ మూవీతోనే క్లాసిక్ హిట్ అందుకున్న ఈ బ్యూటీ..ప్రస్తుతం వరుస మూవీస్ చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రజెంట్ ఆమె నటిస్తున్న చిత్రాల్లో 'ఎపిక్' ఒకటి. ఈ సినిమాతో ఆమె మరోసారి ఆనంద్ దేవరకొండతో జతకట్టబోతుండగా.. మూవీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ బ్యూటీ కోలీవుడ్ ఎంట్రీకి సిద్ధం అయింది. హాట్‌స్పాట్ డైరక్టర్ విఘ్నేష్ కార్తీక్‌తో జివి ప్రకాష్ ఓ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఫీమేల్ లీడ్ కోసం వైష్ణవి చైతన్యను ఫైనల్ చేశారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అన్నీ పనులు కంప్లీట్ కాగా.. త్వరలో దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇవ్వనున్నారు మేకర్స్. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ నెట్టింట వైరల్ అవుతుండగా.. వైష్ణవి ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే!!

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న లేటెస్ట్ రివేంజ్ రొమాంటిక్ లవ్ స్టోరీ 'డెకాయిట్'. ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ 'రూబారూ' ప్రోమో రిలీజ్ చేశారు. 'జూలీయట్.. నువ్వు ఉంటావు కదా' అని స్టార్ట్ అయిన ఈ ప్రమోలో అడివి శేష్, మృణాల్ ఇన్నోసెంట్ లుక్స్ ఆకట్టుకుంటుండగా.. ఫైనల్‌గా అడివి శేష్ జైల్లో ఉన్నట్లు చూపిస్తూ ప్రోమో కట్ చేశారు. ఈ ప్రోమోను సోషల్ మీడియా వేదికగా హీరో అడివి శేష్ షేర్ చేస్తూ.. 'జూలీయట్.. ఎందుకు మోసం చేసినవే' అనే ట్యాగ్‌ను జోడించి ఆసక్తిని పెంచాడు. కాగా.. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో.. ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్, సునీల్, అతుల్ కులకర్ణి కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల మధ్య 'డెకాయిట్' చిత్రం ఉగాది కానుకగా మార్చి 19న థియేటర్లలోకి రానుంది.



# జాంబీల హంగామా మళ్లీ మొదలు

'జాంబీ రెడ్డి' అనే సరికొత్త ప్రయోగంతో హీరోగా ఎంట్రీ ఇచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్న తేజా సజ్జా.. ప్రజెంట్ బాక్సాఫీస్ వద్ద వరుస బ్లాక్ బస్టర్స్‌తో సంచలనం సృష్టిస్తున్నాడు.పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీ బిజీగా ఉన్న ఈ యువ హీరో.. ఇప్పుడు తన కెరీర్‌లో ఫస్ట్ హిట్ ఇచ్చిన జోనర్‌లో మళ్లీ అడుగుపెడుతున్నాడు. తెలుగులో మొదటి జాంబీ సినిమాగా తెరకెక్కి రికార్డు క్రియేట్ చేసిన 'జాంబీ రెడ్డి'కి సీక్వెల్‌గా ఇప్పుడు 'జాంబీ రెడ్డి 2' పట్టాలెక్కడానికి సిద్ధమైంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని తెలుస్తుండగా.. మొదటి భాగం (జాంబీ రెడ్డి)కి ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించగా రెండో భాగాన్ని ఓ సర్‌ప్రైజింగ్ డైరెక్టర్ హ్యాండిల్ చేయబోతున్నారని టాక్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ సీక్వెల్‌లో జాంబీల హంగామా మామూలుగా ఉండబోదని తెలుస్తుండగా.. ఈ ఎగ్జైటింగ్ న్యూస్‌తో ప్రేక్షకులు థ్రిల్ అవుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,